సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 16 సెప్టెంబర్ 2022 శుక్రవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 215

## దద్దరిల్లిన ఉభయ సభలు

- టిడిపి ముప్పేట దాడితో స్తంభించిన అసెంబ్లీ, శాసన మండలి
- జాబ్ రావాలంటే జగన్ పోవాలంటూ సభ్యుల నినాదాలు
- సిఎం, స్పీకర్‌తో సహా అధికారపక్షం ఎదురు దాడి
- వ్యూహాత్మక ఆందోళనతో అధికారపార్టీకి చుక్కలు
- టిడిపి ఎమ్మెల్యేలఒక రోజు సస్పెన్షన్‌తో ఏకపక్షంగా సాగిన అసెంబ్లీ

6




### అసెంబ్లీలో రామానాయుడు

## చెడుగుడు!



- అమరావతిపై 5 కోట్ల మంది మనోభావాల సాక్షాత్కారం
- ఆవు కథలొద్దు బుగ్గన గారూ... పోలవరంపై శ్వేతపత్రం ఇవ్వగలరా?
- నిమ్మలకు సమాధానం చెప్పలేక నీళ్లునమిలిన బుగ్గన
- ఆత్మరక్షణలో అధికారపక్షం.. అడుగడుగునా అడ్డగింత
- పంచాయితీల నిధులు దారిమళ్లించడం వికేంద్రీకరణ కోసమా?
- అమరావతిపై ఎన్నికలకు ముందు ఏంచెప్పారు... ఇప్పుడేమంటున్నారు?

5

### అసెంబ్లీలో అధికారపక్షానికి

## చుక్కలు చూపిన కేశవ్



- అక్రమాలు నిజమైతే బినామీ చట్టాన్ని ప్రయోగించండి
- అమరావతితోపాటు విశాఖ భూములపై విచారణ జరపండి
- అరిగిపోయిన రికార్డునే మళ్లీమళ్లీ ఎన్నిసార్లు వేస్తారు?
- సిగ్గులేకుండా తప్పుడు మాటలు మాట్లాడతారా?
- రాజధాని ప్రకటనకు ముందు భూములు కొన్నామని నిరూపిస్తే రాసిస్తా
- సమాధానం చెప్పలేక ఆర్థికమంత్రి బుగ్గన హ్యాండ్సప్

6



### అసెంబ్లీ సాక్షిగా...

## అమరావతిపై సిఎం విషం!



- రైతులు పెయిడ్ ఆర్టిస్టులైతే మీ డీజీపీ గుర్తింపు కార్డులు ఎలా ఇచ్చారు?
- సీపీఎస్, మద్య నిషేధం, 45 ఏళ్లకే పెన్షన్ అని చెప్పిన నీపై ఎన్ని 420 కేసులు పెట్టాలి?
- అమరావతి భూములు ఎకరా 17 కోట్లు అని చెప్పి బ్యాంకుల్లో ఏ విధంగా అప్పు తెచ్చారు?
- మూడేళ్లుగా అడ్డగోలుగా దోచుకోవటం తప్ప ఉత్తరాంధ్రకు మీరు ఒరగబెట్టింది ఎమిటి?
- ఉత్తరాంధ్రకెళితే ఊరుకుంటారా అని ప్రాంతీయ విద్వేషాలు రెచ్చకొడుతుంది ఎవరు?

4

# మహాపురుషుడి మైలురాళ్లు



## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం జిల్లాలో 23 వేల
ఎకరాలకు సాగునీరు
అందించడం కోసం
1986 లో 6 కోట్ల నిధులు
అందించి "మద్దువలస"
పనులు ప్రారంభించిన
రైతు బాంధవుడు
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్థన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## జన్మభూమి

తమ ఎదుగుదలకు
కారణమైన జన్మనిచ్చిన
గ్రామాల అభివృద్ధిలో వారిని
భాగస్వాములను చేస్తూ
1996 ఫిబ్రవరిలో
"జన్మభూమి" కార్యక్రమానికి
శ్రీకారం చుట్టారు
మన చంద్రన్న

- టి.డి. జనార్థన్




# పాదయాత్ర హామీ ఏమైంది జగన్ మోసపు రెడ్డి?

తేది : 07-11-2017
స్థలం : కడప జిల్లా, ఎర్రగుంట
హామీ : ప్రతి ఉద్యోగికీ ఇల్లు కట్టిస్తా

**93**

## 95% హామీల అమలు అంటే ఇదేనా?

- ప్రతి ఉద్యోగికీ ఇల్లు కట్టిస్తా
- పేదల కోసం కసిగా పనిచేస్తా
- పాదయాత్ర సందర్భంగా బహిరంగసభలో జగన్

"నాకు కాసుల కక్కుర్తి లేదు.. కేసులంటే భయం లేదు.. నాకున్నది మంచి చేయాలనే కసి మాత్రమే. నేను చనిపోయిన తరువాత కూడా ప్రతి పేదవాడి గుండెల్లో బతకాలనే కసి ఉంది... ప్రత్యేక హోదా రావాలని, ప్రతి యువకుడికి ఉద్యోగం ఇవ్వాలని, రైతులకు మళ్ళీ పాతరోజులు రావాలనే కసి ఉంది. మూడునాలుగేళ్ళలో మద్యపానం పూర్తిగా తీసేయాలనే కసి ఉంది... ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో చదువుల విప్లవం రావాలనే కసి ఉంది... ప్రతి పేదవాడిని ఇంజనీర్, డాక్టర్ చేయాలనే కసి ఉంది. రాష్ట్రాన్ని అవినీతి ఆంధ్రప్రదేశ్ పేరు నుండి అభివృద్ధి ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలనే కసి ఉంది... అవినీతి పరులను జైల్లో పెట్టించాలనే కసి ఉంది... చంద్రబాబు వల్ల పూర్తిగా నష్టపోయిన ప్రజలకు భరోసా ఇస్తూ ముందడుగు వేస్తున్నా... అందుకు మీ అందరి చల్లని ఆశీస్సులు, దేవుడి దీవెనలు కావాలి..."

"...చంద్రబాబు తన మాఫియా సామ్రాజ్యాన్ని తయారు చేశారు..."



వివరాలు 2లో...

**నేడు** మూడేళ్లలో ఒక్క ఇల్లు కట్టలేదు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులను వంచించారు.

# మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

# అసెంబ్లీ సాక్షిగా అమరావతిపై జగన్‌రెడ్డి విషం

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

ఆంధ్రుల కలల రాజధాని అమరావతిపై అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మరోమారు విషం కక్కారు. పరిపాలన వికేంద్రీకరణపై స్వల్పకాలిక చర్చ పేరుతో దాదాపు మూడుగంటలపాటు ముఖ్యమంత్రి, మంత్రులు సాగదీస్తూ అమరావతిపై బురదజల్లే ప్రయత్నం చేశారు. అయితే టీడీపీ శాసనసభాపక్ష నేత నిమ్మల రామానాయుడు, పీఎసీ చైర్మన్ పయ్యా వుల కేశవ్‌లు అమరావతిపై ఆరోపణలకు దీటుగా సమాధానమిస్తూ అధికారపక్షానికి చుక్కలు చూపించారు. చివరగా ముఖ్యమంత్రి జగన్ సుమారు గంటకు పైగా సమయాన్ని ప్రజారాజధాని అమరావతిని బద్నాం చేయడానికి,ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు, జగన్‌రెడ్డి అడ్డగోలు విధానాలపై పదేపదే ప్రశ్నిస్తున్న ఈనాడు, ఎబిఎన్, టీవి 5లపై బురద జల్లడానికే అధిక సమయం తీసుకున్నారు. పసలేని వాదనతో ముఖ్యమంత్రి జగన్‌చేసిన సుదీర్ఘ ప్రసంగంలో అమరావతిపై చేసిన ప్రతి ఆరోపణకు తెలుగుదేశంపార్టీ సమాధానమిస్తుంది. అయితే ఇది జగన్‌రెడ్డి కోసమో, వైసిపి మూకలకోసమో కాదు... 5 కోట్ల ఆంధ్రులకు వాస్తవమేమిటో తెలియజెప్పేందుకు మాత్రమే.

**ఆరోపణ 1:** అమరావతిలో అన్నీ గ్రాఫిక్సే.

**వాస్తవం:** రాజధాని గురించి ముఖ్యమంత్రి ప్రసంగించిన అసెంబ్లీ,పక్కనే పరిపాలిస్తున్న సచివాలయం, నీ అవినీతి కేసులు విచారిస్తున్న హైకోర్టు,మీ బినామీలకు భూములు కేటాయించే ఏపీఐఐసీ భవనం, అక్రమ కేసులు పెట్టించే డీజీపీ కార్యాలయం... అన్నీ గ్రాఫిక్సేనా!

**ఆరోపణ 2:** టీడీపీ హయాంలో రాజధానిపై ఖర్చు చేసింది రూ.5 వేల కోట్లే.

**వాస్తవం:** 2015 అక్టోబర్ 22న రాజధాని పనులు శంకుస్థాపన చేసి 4ఏళ్లలో రూ.9,165కోట్లు రాజధాని నిర్మాణానికి వ్యయం చేయడం జరిగింది.

**ఆరోపణ 3:** ఎకరా రూ.20 కోట్ల చొప్పున 5,020 ఎకరాలు అమ్మి లక్షకోట్లతో రాజధాని కడతారంట! ఎకరా రూ.20 కోట్లకు ఎవరైనా కొంటారా?

**వాస్తవం:** అనంతవరం, మందడం, ఉద్దండరాయుని పాలెం, లింగాయపాలెం, వెంకటపాలెం గ్రామ పరిధిలో రైతులిచ్చిన భూమిలో 480 ఎకరాలను ఎకరా రూ.17.74 కోట్ల చొప్పున బ్యాంకుల్లో తనఖా పెట్టి హడ్కో రుణం కోసం దరఖాస్తు చేసింది మీరు కాదా? అమరావతి భూములు విలువైనవి కాకపోతే బ్యాంకులకు ఎకరా రూ.17కోట్లని ఎలా చెప్పారు?

**ఆరోపణ 4:** 5 ఏళ్లలో కనకదుర్గమ్మ ఫ్లై వోవర్ పూర్తి చేయలేదు.

**వాస్తవం:** వైయస్ హయాంలో అసాధ్యమన్న కనకదుర్గమ్మ ఫ్లైవోవర్‌ను టీడీపీ మొదలుపెట్టి 85% మేర పనులు పూర్తి చేయడం జరిగింద. మిగిలిన మొత్తానికి నిధులు కూడా మంజూరు చేయడమైంది. (అనుబంధం-2)

**ఆరోపణ 5:** రాజధాని నిర్మాణానికి రూ.5 లక్షల కోట్లు ఖర్చు పెట్టే స్థోమత మనకుందా? ప్రాజెక్టు పూర్తయ్యేసరికి రూ.30 లక్షల కోట్లు కావాలి.

**వాస్తవం:** రాజధాని మాస్టర్ ప్లాన్ ప్రకారం రాబోయే 15 ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి ఖర్చు చేసేది కేవలం రూ.14 వేల కోట్లు మాత్రమే. అభివృద్ధికి అవసరమైన మిగిలిన నిధులు వివిధ ఏజెన్సీలు దశలవారీగా సమకూరుస్తాయి.



**ఆరోపణ 6:** రాజధానిలో కమర్షియల్ మోనిటైజేషన్‌కు అందుబాటులో ఉన్న భూమి కేవలం 5,020 ఎకరాలు మాత్రమే.

**వాస్తవం:** రాజధానిలో ఎకనమిక్ సిటీ కోసం కేటాయించిన 3,254 వివిధ కేటాయించేందుకు ప్రత్యేక కేటగిరిలో చూపినవి. ఆ భూములతో కలిపితే 8,274 ఎకరాల భూమి కమర్షియల్ మానిటైజేషన్‌కు అందుబాటులో ఉంది. ముఖ్యమంత్రి చూపిన జిఓలోనే ఈ విషయం స్పష్టంగా ఉంది. జిఓలు కేవలం ఒక అంశాన్ని మాత్రమే చదువుతూ ఎకనమిక్ సిటీ కోసం కేటాయించిన 3,254 ఎకరాలు రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కోసమని చెప్పడం ఆయన అవగాహనారాహిత్యానికి నిదర్శనం. (మొత్తంగా అందుబాటులో ఉన్న 8,274 ఎకరాలను వైసిపి ప్రభుత్వం హడ్కోకు చెప్పిన ప్రకారం ఎకరా 17.74 కోట్లుగా గుణిస్తే

**ఆరోపణ 7:** అమరావతి రైతుల పాదయాత్రలో పాల్గొంటున్నది అసలు రైతులు కాదు.. హైదరాబాద్, ఇతర ప్రాంతాల వారు, పెయిడ్ ఆర్టిస్టులు. (మంత్రులు అన్నమాటలు)

**వాస్తవం:** ఆధార్ కార్డులు, ఫోటోలు తీసుకుని అడ్రసులు అన్నీ పరిశీలించి 600 మందికి ఐడీ కార్డులు ఇచ్చిన డీజీపీని అడిగితే వారంతా అసలో, నకిలీనో ఆయనే మీకు సమాధానమిస్తారు.

**ఆరోపణ 8:** అమరావతిలో లేని వాటిని ఉన్నట్లు భ్రమగొలిపి రైతులను మోసగించిన చంద్రబాబునాయుడి పై 420 కేసు పెట్టాలి.

**వాస్తవం:** సీపీయస్ రద్దు, మద్యనిషేధం, 45 ఏళ్లకే పెన్షన్..వంటి ఎన్నో అంశాలపై మాటతప్పి, మడమ తిప్పిన జగన్‌రెడ్డిపై ఎన్ని 420కేసులు పెట్టాలి? చంద్రబాబునాయుడు మీలాంటి సైకోలు ఎన్ని ఇబ్బందులు పెట్టినా అమరావతివిషయంలో మాటపై నిలబడ్డారు. మీమాది ఎన్నికల ముందు ఒక మాట,ఎన్నికల తర్వాత మరోమాట మాట్లాడలేదు.

**ఆరోపణ 9:** పొరుగున ఉన్న విజయవాడలో కూడా చంద్రబాబునాయుడు అయిదేళ్లలో ఏమీచేయలేదు.

**వాస్తవం:** గత 5ఏళ్లలో విజయవాడకు దాదాపు రూ.6 వేల కోట్లు వ్యయం చేసి అభివృద్ధి చేశాం.

**ఆరోపణ 10:** టీడిపి గాలికొదిలేస్తే విజయవాడ ఈస్ట్ బైపాస్ రోడ్డు మేం అభివృద్ధి చేస్తున్నాం.

**వాస్తవం:** అమరావతి రింగు రోడ్డు కోసం చంద్రబాబునాయుడు గారి హయాంలో 189 కి.మీ. కేంద్రం నుంచి అనుమతి తెస్తే, భూసేకరణ చేయలేక 78 కి.మీ.ల ఈస్ట్ బైపాస్ రోడ్డుకు కుదించుకోవడం మీ చేతకానితనం కాదా?

**ఆరోపణ 11:** పరిపాలనా వికేంద్రీకరణవల్ల గోదావరి వరదలను సమర్థవంతంగా ఎదుర్కోగలిగాం.

**వాస్తవం:** వరదలు సంభవించాక రెండు వారాలకు కేవలం 4 ఉల్లిపాయలు, 4 టమోటాలు ఇచ్చి మమ్మల్ని గాలికొదిలేశారని గోదావరి జిల్లాల వరద బాధితులు మీడియా ముఖంగా చెప్పిన మాటలు మీకు గుర్తులేదా? లేక నటిస్తున్నారా?

**ఆరోపణ 12:** అమరావతి రాజధానికి మేం వ్యతిరేకం కాదు.

**వాస్తవం:** సీయంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే పనులు నిలిపివేయడం, 80%పైగా పూర్తయిన భవనాల నిర్మాణాన్ని నిలిపేయడం, రైతులపై కేసులు పెట్టడం, రైతులు న్యాయం కోసం చేస్తున్న ఆందోళనలు,యాత్రలపై పోలీసులతో ఉక్కుపాదం మోపడం కక్షపూరిత చర్యల్లో భాగం కాదా?

**ఆరోపణ 13:** అమరావతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కోసం కాదు. పెత్తందారుల కోసమే.

**వాస్తవం:** ఎస్సీ నియోజకవర్గంలో నిర్మిస్తూ చుట్టుపక్కల 9ఎస్సీ నియోజకవర్గాల మధ్య నిర్మిస్తున్న అమరావతిలో 70% ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఉన్నారు. భూములిచ్చిన రైతుల్లో కూడా సింహభాగం వారే.

**ఆరోపణ 14:** ఇక్కడ నుంచి ఉత్తరాంధ్రపోయి ఆ గుడుల్లో ఏమని మొక్కుతారు? ఉత్తరాంధ్ర ప్రజలు గమ్మగా ఉండాలంట. భావోద్వేగాలను రెచ్చ గొట్టడం ధర్మమేనా?

**వాస్తవం:** అమరావతి ఉద్యమంపై విషం చిమ్మటం మీకు కొత్తేమీ కాదు. గతంలో న్యాయస్థానం టు దేవస్థానం పేరుతో రైతులు తిరుపతికి పాదయాత్ర చేపట్టినప్పుడు ఇలాగే రెచ్చగొట్టారు. కొన్నిచోట్ల మీ రౌడీమూకలతో దాడులు చేయించారు. కానీ ప్రజలు అమరావతి రైతులకు బ్రహ్మరథం పట్టారు. చైతన్యవంతులైన ఉత్తరాంధ్ర ప్రజలు కూడా గతం కంటే మిన్నగా ఆదరిస్తారు.

**ఆరోపణ 15:** రాష్ట్రం బాగుపడాలంటే దొంగలముఠా చంద్రబాబునాయుడు, ఈనాడు రామోజీరావు, ఎబిఎన్ రాధాకృష్ణ, టివి 5 నాయుడు పోవాలి.

**వాస్తవం:** ఈ భూమ్మీద ఎవరికి కాలంచెల్లితే వారు పోతుంటారు. ఎవరూ శాశ్వతం కాదు. నీకంటే దారుణంగా మాట్లాడిన నీపూర్వీకులు ఎలా పోయారో ఒకసారి ఏవిధంగా పోయారో ఒకసారి తిరిగి చూసుకో. ప్రజల తరపున పోరాడుతున్న ప్రతిపక్షనేత, పత్రికాధిపతులను రాష్ట్రాన్ని అడ్డంగా దోచేస్తున్న మీరు దొంగలముఠా అనడం దొంగే దొంగ అని అరిచినట్లుగా ఉంది.

# అసెంబ్లీలో రామానాయుడు చెడుగుడు!

**(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)**

అమరావతి రాజధానిగా ఎందుకు ఉండాలో తెలుగుదేశం పార్టీ శాసనసభా పక్ష ఉపనాయకుడు నిమ్మల రామానాయుడు అసెంబ్లీలో చేసిన ప్రసంగం అయిదు కోట్ల మంది రాష్ట్రప్రజల మనోగతాన్ని సాక్షాత్కరించింది. అమరావతి రాజధానిగా ఎందుకు ప్రకటించాల్సి వచ్చింది. అమరావతి అభివృద్ధిపై తెలుగుదేశం పార్టీకి ఉన్న ఆలోచనలు ఏమిటి,అయిదేళ్లలో రాజధాని ప్రాంత అభివృద్ధి కోసం నాటి టిడిపి ప్రభుత్వం ఏంచేసింది తదితర అంశాలతోతనకు కేటాయించిన తక్కువ సమయంలో స్పష్టమైన అభిప్రాయాలను వెల్లడించారు రామానాయుడు. రామానాయుడును అడ్డుకునేందుకు పిట్టకథల మంత్రి బుగ్గన చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. చివరికి ఏంచెప్పాలో తెలియక బుగ్గన తెల్లముఖం వేసి నీళ్లునమిలారు. అసెంబ్లీలో నిమ్మల రామానాయుడు ఏమన్నారో ఆయన మాటల్లోనే...!

## అందరి ఆమోదంతోనే అమరావతి ఎంపిక

రాష్ట్ర విభజన తర్వాత 13జిల్లాల చిన్న ఆంధ్రప్రదేశ్ మళ్లీ అభివృద్ధి చెందాలి. పాలనా సౌలభ్యం ఉండాలనే ఉద్దేశంతో... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మధ్యస్థంగా 600 కిలోమీటర్ల నడుమ ఆ రోజు అమరావతిని తీసుకున్నాం. సాక్షాత్తు అసెంబ్లీలో ఆరోజున ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అమరావతిని స్వాగతిస్తున్నానని అన్నారు. 30వేల ఎకరాల పైబడి ఉండాలని చెప్పారు. అధికార, ప్రతిపక్షాలు, ఇతర పక్షాలన్నీ ఆమోదయోగ్యంతో అమరావతికి రూపకల్పనచేశారు.

## ఉన్నతస్థాయి నగరాల సరసన చేర్చేందుకే!

అమరావతిని అభివృద్ధిచేయాలనే ఆలోచన ఎందుకు వచ్చిందంటే..ఈరోజు 61శాతం హైదరాబాద్ నుంచే ఆదాయం వస్తోంది. 175నియోజకవర్గాలకు ఆదాయం వచ్చే విధంగా ఆలోచనతో పాలనా సౌలభ్యం కోసం 14 వేల కోట్లు లోటుఉన్నా అమరావతిని అభివృద్ధి చేయాలని ఆరోజు నిర్ణయించాం.అసెంబ్లీ, సెక్రటేరియట్, హైకోర్టు నిర్మాణం,జ్యుడీషియం బంగ్లా, మంత్రులు, ఎమ్మెల్యే క్వార్టర్లు, గెజిటెడ్ ఆఫీసర్లు, ఎన్ జిఓ క్వార్టర్లు, కొండవీటివాగు లిఫ్ట్ స్కీమ్ తదితరాల నిర్మాణం చేపట్టాం. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 3సంవత్సరాల 3నెలల్లో ఒక్కరూపాయి ఖర్చుపెట్టకుండా ఈ రోజు పాలన సాగిస్తున్నారంటే ఆనాడు అభివృద్ధి చేసిన రాజధానే కారణం.

## ఎన్నికల నాటి మాటలు ఏమయ్యాయి?

2019 ఎన్నికల ముందు కూడా వైసిపికి సంబంధించిన నాయకులు చెప్పారు. అమరావతిలో జగన్ ఇల్లు కట్టుకున్నారు. ఒక్క అంగుళం కూడా ఇక్కడ



**"అధ్యక్షా... అసలు కంటే కొసరు ఎక్కువ మాట్లాడుతుంటారు మన బుగ్గన గారు... ఆయన శాఖపై పట్టు ఉండదుగానీ డిల్లీలో మాత్రం అప్పులు తెచ్చుకోవడానికి మంచి పట్టు చూపుతుంటారు... ఏదైనా శ్వేతపత్రం రిలీజ్ చేస్తారా చర్చకు సిద్ధమా అంటే అవుకథలు చెబుతుంటారు... నేను అడిగిన దానికి మీ వద్ద సమాధానం ఉంటే చెప్పండి టకటక"**

నుంచి కదలదు. భవిష్యత్తులో అభివృద్ధి చేస్తామని చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి మాటమార్చారని అన్ని రాజకీయ పార్టీలు మాటతప్పాల్సిన పనిలేదు. అభివృద్ధి వికేంద్రీకరణ చేయాలే తప్ప పాలనా వికేంద్రీకరణ పేరుతో రాజధానిని ముదుముక్కలు చేయడం తలను మూడుముక్కలు చేయడమే.

## చైనా కంటే ఎపి పెద్దదా?

140కోట్ల జనాభా ఉన్న చైనాకు బీజింగ్ నుంచి, 130 కోట్ల జనాభా ఉన్న భారత్‌కు డిల్లీ నుంచి, 20 కోట్లు ఉన్న యుపికి లక్నో నుంచి పాలన జరుగుతోంది. 5కోట్ల జనాభా ఉన్న చిన్న రాష్ట్రానికి పాలనా సౌలభ్యం లేకుండా చేయడం అన్యాయం... వ్యతిరేకిస్తున్నాం. అమరావతి దేవతల రాజధాని. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం సామాజిక న్యాయంతో తాడికొండ,నందిగామ ఎస్సీ నియోజకవర్గాల అమరావతి రాజధానిగా ఆరోజు ప్రకటించాం. రాజధాని పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బిసి 70శాతం ఉన్నారు.

## రైతు కన్నీరు రాష్ట్రానికి మంచిదికాదు

మీద్వారా కోరుతున్నా. రైతుల కంటకన్నీరు రాష్ట్రానికి మంచిదికాదు. ఒక్క అంగుళం భూమి గురించి తలబద్దలు కొట్టుకుంటున్న పరిస్థితుల్లో అమరావతి రైతులు 33వేల ఎకరాల భూములు త్యాగం చేశారు. రైతుల కంటకన్నీరు మంచిది కాదు. అటు రాయలసీమ, ఇటు ఉత్తరాంధ్ర అభివృద్ధికి కట్టుబడి రాజధానిని నిర్ణయించాం. రాజధాని మీద బుగ్గన గారు చెప్పేది కొత్తకథేమీ కాదు... ఈ మూడు సంవత్సరాల్లో 30 సార్లు చెప్పారు.

## విశాఖ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేశాం

అమరావతిని అభివృద్ధి చేయాలనే విధంగా 13 జిల్లాలను అభివృద్ధి చేయాలనుకున్నాం. విశాఖను ఆర్థిక,టూరిజం రాజధాని, ఫార్మా సిటీగా అభివృద్ధి చేయాలని మేం భావించి ప్రణాళికలు రూపొందించాం. ఎపిలో విశాఖ నెం.1 ఫైనాన్షియల్ హబ్‌గా, ఐటీ హబ్‌గా,ఫార్మా హబ్‌గా తీర్చిదిద్దాలని భావించాం. రుషికొండలో 145కోట్లతో మిలినీయం టవర్స్ కట్టాం.

## ఇరిగేషన్‌పై శ్వేతపత్రం ఇవ్వగలరా?

మంత్రి గుడివాడ అమర్నాథ్ ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీని పొగుడుతూ మాట్లాడతారు. మా పార్టీలో ఉన్నపుడు చంద్రబాబునుకూడా బాగా పొగిడారు. విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు అని విశాఖ స్టీల్ ప్లాంట్ సాధించాం. ప్రైవేటీకరణ చేస్తుంటే 31మంది ఉండి కూడా మాట్లాడలేదు. మెడ్ టెక్ జోన్, లులు గ్రూప్, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటివి తెచ్చి ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషిచేశాం.

## పోలవరంపై శ్వేతపత్రం ఇవ్వగలరా?

పదేపదే లేచి బుగ్గనగారు ఒకే కథ చెబుతున్నారు. గత అయిదేళ్లలో ఇరిగేషన్‌కు మీరెంత పెట్టారో, మేమెంత పెట్టారో వైట్ పేపర్ ఇస్తే ఎవరి చిత్తశుద్ధి ఏమిటో తెలిసిపోతుంది. రాష్ట్రాన్ని కరువురహితంగా మార్చే ప్రాజెక్ట్ పోలవరం. 2014-19మధ్య ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు కూడా సమాన న్యాయం జరగాలన్న ఉద్దేశంతో పోలవరం ప్రాజెక్ట్ ను శరవేగంతో పరుగులు తీయించి మేం 72శాతం పూర్తిచేస్తే మూడేళ్లలో మీరు రెండుశాతం కూడా పూర్తి చేయలేదు. పాలనావికేంద్రీకరణ కంటే అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలని చెప్పేందుకే మీద్వారా పోలవరంను ప్రస్తావించా. ఉత్తరాంధ్ర, రామలసీమతోపాటు అమరావతి అభివృద్ధికి మేం చిత్తశుద్ధి పనిచేశామని చెబుతున్నా.

## అవుకథలు వద్దు... పాయింటుకు రండి

రాయలసీమకు సంబంధించి కియా కార్ల పరిశ్రమ, కర్నూలులో మెగా సీడ్ పార్కు, 5,680 ఎకరాల్లో సోలార్ పార్కు తెచ్చాం. బుగ్గన గారు అవుకథ వద్దు... టకటలా సమాధానం చెప్పు. బుగ్గన శాఖకంటే డిల్లీలో అప్పులపై శ్రద్ధచూపుతారు. రాయలసీమలో మొబైల్ ఫోన్లు, రేణిగుంట ఎలక్ట్రానిక్ హబ్ తెచ్చింది ఎవరు? రాజధానిని మార్చే హక్కు శాసనసభకు లేదని హైకోర్టు చెప్పింది. రాష్ట్రానికి ఆ అధికారం లేదని కుండబద్దలు గొట్టింది.స్పీకర్ నుద్దేశించి మాట్లాడుతూ మాకు ఒక నిమిషం అవకాశం ఇచ్చి అద్భుతగులుతున్న అధికారపక్ష నేతలకు 25నిమిషాలు అవకాశం ఇస్తున్నారు. మేం ఏం మాట్లాడాలా మీరు చెబుతారా... మీరు చెప్పింది మేం చదవాలా అంటూ నిమ్మల రామనయుడు విరుచుకుపడ్డారు.

## ఆర్థికసంఘ నిధులు దారి మళ్లించడం వికేంద్రీకరణా?

ఆర్థికమంత్రి అమరావతిలో కంటే డిల్లీలో ఎక్కువ ఉంటారు. ఆయన ఆర్థికమంత్రి బాధ్యతల కంటే అప్పు లమంత్రిగానే బాగా పనిచేస్తున్నారు. వికేంద్రీకరణ గురించి మీరు మాట్లాడతారా? 14,15 సంఘం ద్వారా సర్పంచ్‌లకు నిధులు ఇస్తే దారిమళ్లించా రు. 2014-19 మధ్య మేము కూడా అధికారంలోకి ఉన్నాం. ఆర్థిక సంఘం నిధులు డైరక్ట్‌గా పంచాయి తీల ఎకౌంట్‌లోకి వెళ్లేలా చేశాం. గ్రామాల్లో జ్వరాలు ప్రబలితే కనీసం శానిటేషన్ చేసుకోవడానికి, డ్రింకింగ్ వాటర్‌కు కూడా పంచాయితీలకు డబ్బులు లేవు. అభివృద్ధికి సహక రించాలే తప్ప నిధులు దారిమళ్లించడం కరెక్టు కాదు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు డైవర్ట్ అవుతున్నాయి. ఆ పేరుతో ఒక్కరూపాయి కూడా ఈ ప్రభుత్వం ఖర్చు పెట్టలేదు. సబ్ ప్లాన్ నిధులు ఎందుకు డైవర్ట్ చేశారు? దీనివల్ల క్షేత్రస్థాయిలో అభివృద్ధి, సంక్షేమాలు కుంటుపడతాయి.

# దద్దరిల్లిన ఉభయసభలు

- టిడిపి ముప్పేట దాడితో స్తంభించిన అసెంబ్లీ, శాసనమండలి
- జాబ్ రావాలంటే జగన్ పోవాలంటూ సభ్యుల నినాదాలు
- సిఎం, స్పీకర్‌తో సహా అధికారపక్షం ఎదురుదాడి
- వ్యూహాత్మక ఆందోళన, అర్థవంతమైన చర్చతో అధికారపార్టీకి చుక్కలు
- టిడిపి ఎమ్మెల్యేల ఒకరోజు సస్పెన్షన్‌తో ఏకపక్షంగా సాగిన అసెంబ్లీ



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తొలిరోజైన గురువారం ఉభయసభల్లో టిడిపి సభ్యుల వ్యూహాత్మక ఎత్తుగడకు అధికారపార్టీ చిత్తయింది. జాబ్ రావాలంటే జగన్ పోవాలనే నినాదంతో టిడిపి సభ్యులు ఉభయసభలను హెూరెత్తించారు.కీలకమైన అధికారవికేంద్రీకరణపై చర్చ సమయంలో టిడిపి సభ్యుడు కేశవ్‌కు అవకాశం ఇవ్వక పోవడంతో దేశం సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో టిడిపి సభ్యులను ఒకరోజు శాసనసభనుంచి సస్పెండ్ చేస్తూ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రతిపాదించగా, స్పీకర్ ఆమోదించారు.టిడిపియువనేత నారా లోకేష్, తెలుగుదేశంపార్టీ రాష్ట్రఅధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సారథ్యంలో టిడిపి శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఉదయం 8.30గంటలకు ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు ఇంటివద్దనుంచి తమవాహనాల్లో బయలుదేరారు.వెంకటాయపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం అసెంబ్లీకి బయలు దేరారు. సచివాలయం అగ్నిమాపక కేంద్రం నుంచి అసెంబ్లీకి కాలినడకన నిరసన ర్యాలీగా వెళ్లిన టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జాబ్ఎక్కడ జగన్‌రెడ్డి అంటూ నినాదాలతో పాదయాత్ర చేస్తూ ప్లకార్డులతో ప్రదర్శనగా అసెంబ్లీకి చేరుకున్నారు. ఉదయం 9గంటలకు సభ ప్రారంభం కాగానే రాష్ట్రంలో నిరుద్యోగంపై చర్చ జరపాలంటూ టిడిపిసభ్యులు వాయిదా తీర్మానానికి పట్టుబట్టారు. స్పీకర్ అంగీకరిం చకపోతే ప్రకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ పోడియం చుట్టుమట్టారు. టిడిపి సభ్యుల ఆందోళనల నడుమే స్పీకర్ ప్రశ్నోత్తరాలను కొనసాగించారు.ప్రశ్నోత్తరాల సమయంలో అధికార,విపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగింది.స్టడీ సర్కిల్ విషయంలో మంత్రి సమాధానం చెపుతున్నప్పుడు టీడీపీ సభ్యుల ఆందోళన కొనసాగిస్తుండగా రెచ్చిపోయిన మంత్రి మేరుగ నాగార్జున... టిడిపి సభ్యుడు బాల వీరాంజనేయస్వామిని ఉద్దేశించి మాట్లాడుతూ నువ్వు దళితుడివైతే, దళితులకు పుడితే చంద్రబాబు బంధనాల నుంచిబయటకురా అంటూ తప్పుడు వ్యాఖ్యానాలు చేశారు.నాగార్జున అనుచిత వ్యాఖ్యలు చేయ డంతో సభలో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. టీవిరామ సమయం సమయం తర్వాత సభ ప్రారం భమైంది. అంతకుముందు స్పీకర్ చాంబర్ బిఎసి సమావేశం నిర్వహించగా... టిడిపి తరపున అచ్చెన్నాయుడు హాజరయ్యారు. ఐదు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బిఎసి నిర్ణయించింది. తర్వాత మధ్యాహ్నం 12.30గంటలపై అధికార వికేంద్రీకరణ పేరుతో స్వల్పకాలిక చర్చను అధికారపార్టీ ప్రతిపాదించగా, స్పీకర్ ఆమోదించా రు.మధ్యాహ్నం 12.30గంటలకు ప్రారంభమైన స్వల్పకాలిక చర్చ సాయంత్రం 5.30కి సిఎం ప్రసంగం ముగిసేవరకు సుదీర్ఘంగాకొనసాగింది.టిడిపి సభ్యులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్‌కు కొద్దిసేపు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన స్పీకర్... తన కుటుంబంపై చేసిన ఆరోపణలకు వివరణ ఇచ్చేందుకు నిరాకరించడంతో సభలో మరోమారు నిరసన చేపట్టారు. కేశవ్ కు అవకాశం ఇవ్వాలంటూ సభ్యులు పట్టుబ ట్టడంతో ఆర్థికమంత్రి బుగ్గన టిడిపిసభ్యుల సస్పెన్షన్ కు ప్రతిపాదించగా, స్పీకర్ ఆమోదించారు. టిడిపి సభ్యుల సస్పెన్షన్ తర్వాత అసెంబ్లీ సుమారు 2 గంట లపాటు ఏకపక్షంగాసాగింది.శాసనమండలిలో సైతం టిడిపి సభ్యుల ఆందోళనల నడుమ మధ్యాహ్నానికే మండలిచైర్మన్ మోషేన్‌రాజు సభను వాయిదావేశారు.

# అసెంబ్లీలో అధికారపక్షానికి చుక్కలు చూపిన కేశవ్

- అక్రమాలు నిజమైతే బినామీ చట్టాన్ని ప్రయోగించండి
- అమరావతితోపాటు విశాఖ భూములపై విచారణ జరపండి
- అరిగిపోయిన రికార్డునే మళ్లీమళ్లీ ఎన్నిసార్లు వేస్తారు?
- సిగ్గులేకుండా తప్పుడు మాటలు మాట్లాడతారా?
- రాజధాని ప్రకటనకు ముందు కొన్నామని నిరూపిస్తే రాసిస్తా
- సమాధానం చెప్పలేక ఆర్థికమంత్రి బుగ్గన హ్యాండ్సప్



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

అమరావతి రాజధానిలో తెలుగుదేశం నేతలు భూములు కొనుగోలు చేసి అక్రమాలకు పాల్పడ్డారని నమ్మబలికేందుకు అసెంబ్లీలో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది. పిఎసి చైర్మన్ పయ్యావుల కుటుంబ సభ్యులపేర్లను సభలో చదివిన బుగ్గన నిద్రపోతున్న సింహాన్ని లేపి తన్నించుకున్నట్లుగా కేశవ్‌ను కెలికి అభాసుపాలయ్యారు. ఇన్ సైడర్ ట్రేడింగ్ ఆరోపణల్లో దమ్ముంటే బినామీ చట్టాన్ని ఉపయోగించి మా భూములు స్వాధీనం చేసుకోండి... ఇదే సమయంలో విశాఖలో గత మూడేళ్లుగా జరిగిన భూ లావాదేవీలపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోండి అనడంతో అధికారపార్టీ ఇరకాటంలో పడింది. ఆర్థికమంత్రి బుగ్గన కేశవ్‌ను అనవసరం కెలికి గోకి తన్నించుకున్నట్లుగా చేశారన్న అభిప్రాయాన్ని కొందరు వైసిపి సభ్యులు అసెంబ్లీ లాబీల్లో సణగడం కన్పించింది. అసెంబ్లీలో కేశవ్ ఏమన్నారో ఆయన మాటల్లోనే...!

### సాక్షిలో పతాక శీర్షికన వచ్చాకే కొన్నాం

బుగ్గనగారూ మాట్లాడుతూ రాజధాని భూములు తెలుగుదేశం వాళ్లకు ముందే ఎలాతెలిసింది అంటున్నారు. 2014లో వేసిన అరిగిపోయిన రికార్డునే ఆయన మళ్లీ వేస్తున్నాడు. నేనుచాలా స్పష్టంగా ప్రకటన చేస్తున్నాను. ఆనాడు సిఎం ప్రకటన చేసిన తర్వాత, సాక్షిలో పతాక శీర్షికలో వార్తలు వచ్చిన తర్వాత, ఇదే శాసన సభలో గ్రామాలతో సహా వచ్చిన తర్వాత రోజుల్లో నేను భూమి కొన్నాను. ఎలక్షన్ అఫిడవిట్‌లో కూడా చూపా. సిఎం ప్రకటన చేసిన తర్వాత కొంటే తప్పేంటి?

### వాస్తవముంటే బినామీ చట్టాన్ని ప్రయోగించండి

పదేపదే తామేదో కొత్తగా కనిపట్టినట్లు రికార్డులు చదువుతున్నారు.రిజిస్టేషన్లు జరిగిన డేట్లు చెబితే ప్రజలకు నిజమేమిటో తెలుస్తుంది. రాజధాని భూములపై ఎన్నికేసులు పెట్టాలో అన్నీపెట్టారు.ఎన్నికేసులైనా వేసుకోండి... ఎంతమంది నైనా విచారించుకోండి, ఏమీ అభ్యంతరం లేదు.మీరు చెప్పేదాంట్లో దమ్ముంటే బినామీ చట్టాన్ని అమలుచేసి ఆ భూములు తీసుకోండి. ప్రతిపక్షంలో ఉన్నపుడు కేసువేశారు... ఓడిపోయారు. ప్రభుత్వం మారిపోయాక ఇన్ సైడర్ ట్రేడింగ్ అని చెప్పి కోర్టుల్లో చీవాట్లు తిన్నారా, మళ్లీ అరిగిపోయిన రికార్డు వేయడానికి సిగ్గనిపించడం లేదా? మీరు రాజ్యాంగానికి దూరంగా ఆలోచనలు చేస్తున్నారు.

### ఎస్సీ, ఎస్టీలకు హక్కులు కల్పించిందెవరు?

ఎస్సీ,ఎస్టీ భూములు గురించి మాట్లాడుతున్నారు. రాజధాని ప్రకటన తర్వాత విడుదల చేసిన సర్క్యులర్ లో 2014కి ముందు ఎవరిపేరు ఉంటే వారికే సంబంధిత పరిహారంచెందేవిధంగా పొందుపర్చారు. దీనికి ఏంసమాధానం చెబుతారు? మీరు చెప్పేవన్నీ అవాస్తవాలనీ తేలిపోయింది, సుప్రీంలో కేసువేసే ధైర్యం లేదు.మీరు మాపై మాట్లాడతారా? మీకు ధైర్యం, చిత్తశుద్ధి ఉంటే ఈరాజధాని భూములపై కేసులు వేసిన మాదిరిగానే ఈమూడేళ్లలో విశాఖలో జరిగిన భూముల క్రయ,విక్రయాలపై కేసులు పెట్టే ధైర్యం ఉందా? మీరు చెప్పిన వాళ్లకు భూములు రిజిస్టర్ చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

### సిగ్గులేకుండా మాట్లాడతారా?

రాజధాని ప్రకటనకు ముందు మేము భూములు కొని ఉంటే బుగ్గనకు గిఫ్ట్ ఇస్తా. చిత్తశుద్ధి ఉంటే వైట్ పేపర్ పెట్టమనండి.ఇంతపెద్ద ప్రభుత్వంలో రాజధాని ప్రకటన ఎప్పుడు వచ్చిందో,మేం భూములు ఎప్పుడు కొన్నామో డేట్లు తెలియదా,సిగ్గులేకుండా మాట్లాడతారా?6-9-2014లో రాజధానిప్రకటన వచ్చింది.నేను భూములు కొన్నది నవంబర్‌లో... ఇంకేం కావాలి?

# జాతీయం
# NATIONAL NEWS

## ఇద్దరు దళిత మైనర్ యువతులపై అత్యాచారం, హత్య

**చున్నీలతో చెట్టుకు ఉరి వేశారు / ఉత్తరప్రదేశ్‌లో సంచలనం / ఆరుగురు యువకుల అరెస్టు**



లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖీరీ లఖింపూర్ ఖేరీ జిల్లా నిఘాసన్ కొత్వాలి ప్రాంతంలోని తమోలి పూర్వా గ్రామంలో ఇద్దరు దళిత మైనర్ యువతులపై అత్యాచారం చేసి, ఆ తరువాత వారిని హత్య చేసి చున్నీలతో చెట్టుకు ఉరితీశారు. ఆరుగురు యువకులు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారు. చోటు తన స్నేహితులతో కలిసి తమ ఇంట్లోకి అక్రమంగా చొరబడి, తనను కొట్టి,తమ కుమార్తెలిద్దరినీ బలవంతంగా లాక్కెళ్ళారని ఆ అక్కచెల్లెళ్ళ తల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. లాక్కెళ్లిన గంట తరువాతవారు చెట్టుకు వేలాడుతూ కనిపించారని ఆమె బోరున విల పిస్తూ చెప్పారు. మృతుల్లో ఒక అమ్మాయి వయసు 17ఏళ్లు, మరో అమ్మాయి వయసు 15 ఏళ్లు. వారిపై అత్యాచారం చేసి, హత్య చేసినట్లు అటాప్సీ నివేదికలో కూడా వెల్లడైంది. విషయం తెలిసి గ్రామస్థులు ఆందోళనకు దిగారు. కుటుంబ సభ్యులను, ప్రజలను ఒప్పించిన అనంతరం పోలీసు ఉన్నతాధికారులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం లఖింపూర్ ఖేరీ పోస్టు మార్టం హౌస్‌కు తరలించారు. కుటుంబ సభ్యుల సమక్షంలో ముగ్గురు వైద్యులు గురువారం ఉదయం 8 గంటలకు పోస్టుమార్టం నిర్వహించారు.పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు అదనపు డీజీ ప్రశాంత్‌కుమార్ తెలిపారు. లక్నో రేంజ్ ఐజీ లక్ష్మీసింగ్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు

ఈ అఘాయిత్యానికి పాల్పడిన ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ సంజీవ్ సుమన్ తెలిపారు. వారిలో ఒకరిని పోలీసులు కాల్పులు జరిపి అరెస్టుచేశారు.అతనికి బులెట్ గాయం కూడా అయింది. అరెస్టు అయినవారిలో చోటూ, జునైద్, సుహేల్, కరీముద్దీన్, ఆరిఫ్, హఫీజుల్ రెహ్మాన్ ఉన్నారు. సుహేల్,జునైద్‌లకు ఆఇద్దరు అక్కచెల్లెళ్లు స్నేహితులని తెలుస్తోందని,వారే ఇద్దరు అమ్మాయిల్ని చెరుకు తోటలోకి తీసుకువెళ్లినట్లు సంజీవ్ సుమన్ చెప్పారు. పొరుగింట్లో ఉంటున్న చోటు ఈ బాలికలకు మిగిలిన నిందితులకు పరిచయం చేసినట్లు తెలిపారు. యువతులిద్దరూ పెళ్లి చేసుకోమని బలవంతం చేయడంతో హత్య చేసినట్లు సోహైల్, జునైద్‌లు నేరాన్ని అంగీకరించారు. అత్యాచారం, హత్య, పోక్సో చట్టం కింద పోలీసులు కేసులు నమోదు చేశారు.

### రూ.కోటి నష్టపరిహారం ఇవ్వాలి

ఇద్దరు బాలికల కుటుంబ సభ్యులు తమ డిమాండ్లు నెరవేరే వరకు మృతదేహాలను దహనం చేయడానికి నిరాకరించారు. కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, చనిపోయిన బాలిక సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, నిందితులకు ఉరిశిక్ష విధించాలని వారు డిమాండ్ చేశారు.

### యోగి ప్రభుత్వంపై మండిపడిన అఖిలేష్ యాదవ్

ఈ ఘటన నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంపై యూపీ మాజీ సీఎం అఖిలేశ్‌యాదవ్ మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలు, పిల్లలకు రక్షణ కరువైందని విమర్శించారు. వార్తాపత్రికలు, చానళ్లలో తప్పుడు ప్రకటనలు ఇచ్చినంత మాత్రాన యూపీలో శాంతి భద్రతలు మెరుగుపడవని బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ మండిపడ్డారు.

### రాబోయే తరాలు వణికిపోయేలా కఠిన శిక్ష : యూపీ ఉప ముఖ్యమంత్రి

దళిత మైనర్ బాలికలపై అత్యాచారంచేసి, వారిని హత్య చేసినవారిని రాబోయే తరాలు సైతం వణికిపోయే విధంగా శిక్షిస్తామని ఉత్తరప్రదేశ్ ఉపముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్ గురువారం చెప్పారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపిస్తామన్నారు. తాను స్వయంగా పరిస్థితిని సమీక్షిస్తున్నానని చెప్పారు. అత్యున్నత స్థాయి విచారణకు ఆదేశించినట్లు చెప్పారు.

## గాలి బెయిల్ రద్దుచేయండి

**సుప్రీంలో సిబిఐ పిటిషన్**
**విచారణ అడ్డుకుంటున్నారని ఫిర్యాదు**



న్యూఢిల్లీ: గాలి జనార్థన్‌రెడ్డి బెయిల్ రద్దు చేయాలని సుప్రీంకోర్టుకు సీబీఐ విజ్ఞప్తి చేసింది. గాలికి ఇచ్చిన షరతులతో కూడిన బెయిల్ రద్దు చేయాలని పిటిషన్ దాఖలు చేశారు. సాక్షులను బెదిరిస్తున్నారని సిబిఐ సుప్రీంకోర్టుకు తెలిపింది. కేసును గాలి జనార్థన్‌రెడ్డి పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించింది. గాలి జనార్థన్‌రెడ్డి బళ్లారి నుంచి బయటకు పంపాలని సుప్రీంకు సీబీఐ విన్నవించింది. నిందితులు పదేపదే డిశ్చార్జ్ పిటిషన్లు దాఖలు చేస్తూ విచారణ ముందుకు సాగకుండా అడ్డుకుంటున్నారని సిబిఐ తెలిపింది. సిబిఐ పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు వాయిదావేసింది.

## బీజేపీయేతర కూటమి గెలిస్తే వెనుకబడిన రాష్ట్రాలకు ప్రత్యేక హోదా

### బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ సంచలన ప్రకటన

పాట్నా: 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీయేతర కూటమి గెలిస్తే దేశంలోని అన్ని వెనుకబడిన రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇస్తామని జేడియూ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ సంచలన ప్రకటన చేశారు. పాట్నాలో గురువారం ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు. ప్రత్యేక హోదా ఇవ్వకపోవడానికి కారణాలు ఏమీలేవన్నారు.బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేతో ఇటీవలే తెగదెంపులు చేసుకున్న నితీశ్‌కుమార్ బీహార్‌లో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు. ఇందులో కాంగ్రెస్‌పార్టీ కూడా ఉంది. అంతేకాకుండా, కేంద్రంలో బీజేపీయేతర కూటమిఏర్పాటు చేయడానికి కూడా ఆయన తీవ్రంగా కృషిచేస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ఎన్సీపీ అధినేత శరద్ పవార్, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఐఎన్ఎల్‌డీ నేత చౌతాలా, ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్‌తో చర్చలు జరిపారు. అతి త్వరలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాతో కూడా సమావేశం కానున్నారు. మరోవైపు టీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కూడా ఇదే ప్రయత్నంలో ఉన్నారు. అయితే, ఆయన కాంగ్రెస్‌తో కలవడానికి సుముఖంగాలేరు.కేసీఆర్ ఇప్పటికే తృణమూల్ అధినేత్రి, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, డీఎంకే అధినేత, తమిళనాడు సీఎం స్టాలిన్,కేరళ సీఎం విజయన్, జేడీఎస్ అధినేత, మాజీ ప్రధాని దేవెగౌడ, కుమారస్వామి, ఎన్సీపీ అధినేత శరద్‌పవార్, శివసేన అధినేత ఉద్ధవ్ థాకరే, బీహార్ సీఎం నితీశ్, ఆర్జేడీ అధినేత లాలూ తదితరులతో సమావేశమై చర్చలు జరిపారు. ఆయన ప్రత్యేకంగా జాతీయపార్టీ కూడా పెట్టే ఆలోచనలో ఉన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కూడా కాంగ్రెస్ పార్టీతో కలవడానికి ఆసక్తి చూపడంలేదు. పైగా కాంగ్రెస్ పనైపోయిందని ప్రకటన కూడా చేశారు. ఈ నేపథ్యంలో బీజేపీయేతర కూటమి ఏర్పడుతుందా లేదా అన్నది భవిష్యత్తే నిర్ణయించాలి.






### పసిఫిక్ మహాసముద్రంలో త్వరలో

## డీప్ సీ మైనింగ్ ప్రారంభం

న్యూయార్క్: ఇటీవల వివాదాస్పదంగా మారిన డీప్ సీ మైనింగ్ ఆమోదం పొందిన నేపథ్యంలో పసిఫిక్ మహాసముద్రం దిగువన ప్రయోగాలు త్వరలో ప్రారంభం కానున్నాయి. 1970ల తర్వాత మొదటిసారిగా డీప్ సీ మైనింగ్ కంపెనీ అయిన ది మెటల్స్ కంపెనీకి పసిఫిక్ మహాసముద్రంలో మైనింగ్ పరికరాలను పరీక్షించడానికి ఇంటర్నేషనల్ సీబెడ్ అథారిటీ అనుమతిని మంజూరు చేసింది. అయితే కొన్ని ఇతర పసిఫిక్ ద్వీప దేశాలు అథారిటీ నిర్ణయానికి అనుకూలంగా లేవని అవుట్‌లెట్ తెలిపింది. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ ప్రకారం లోతైన సముద్రపు అడుగుభాగం నుండి ఖనిజ వనరులను వెలికితీతకు తరచుగా తవ్వే ప్రక్రియను డీప్ సీ మైనింగ్ అంటారు. మొత్తం సముద్రపు అడుగుభాగంలో దాదాపు మూడింట రెండు వంతుల వరకు ఈ మైనింగ్ ఉంటుంది. 200 మీటర్ల (656 అడుగులు) కంటే ఎక్కువ సముద్రపు లోతులో సముద్ర గర్భం ఉంది. లోతైన సముద్రపు మైనింగ్ వల్ల సముద్ర జీవవైవిధ్యం, పర్యావరణ వ్యవస్థలను తీవ్రంగా దెబ్బతీస్తుందని పరిశోధకులు ఆందోళన చెందుతున్నారు.సముద్రపు అడుగుభాగంలో వజ్రాలు, బంగారం, నికెల్, ఇతర విలువైన లోహాలు లభిస్తాయి. అరుదైన ప్రయోగాత్మక మైనింగ్ పరికరాలతో రాళ్లు, సిల్ట్‌ను తీసేటప్పుడు సముద్రపు అడుగుభాగంలో క్రీప్‌చేసే భారీవాహనం ఉంటుంది. ఇది రైసర్ అని పిలువబడే పరికరం ద్వారా నీటి ఉపరితలం వరకు లాగబడుతుంది. ఈ పరికరాలు సముద్రంలోకి రసాయనకలుషితాలను విడుదల చేస్తాయి.ఇది ఆహార గొలుసులోని ప్రతిస్థాయిలో జీవులను ప్రభావితం చేస్తుంది.అలాగే అవక్షేప ప్లూమ్స్, ఇది పగడాలు, స్పాంజ్‌లపై రంధ్రాలను మూసుకుపోయేలా చేస్తుంది.

రాయల్ మెల్‌బోర్న్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యూనివర్సిటీలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ గావిన్ మడ్ న్యూస్‌వీక్‌తో మాట్లాడుతూ "సాధారణంగా చెప్పాలంటే (లోతైన సముద్రపు మైనింగ్ గురించిన ఆందోళనలు) ప్రత్యేకమైన జీవవైవిధ్యం, అంతరించిపోయే సంభావ్యత ప్రధానమైనవి సాధారణంగా వీటిపై ప్రభావంచూపుతుంది."ఈ ప్రభావాలు వివిధ కారణాలను కలిగిఉంటాయి,లోతైన సముద్రపు మైనింగ్, భూమి ఆధారిత మైనింగ్ కంటే మరింత హాని చేస్తుందాఅనేది అసంబద్ధమని న్యూస్‌వీక్ పేర్కొంది.



### ఎలిజబెత్ పార్థివదేహాన్ని చూసి

## స్పృహ తప్పిన రాజకుటుంబీకులు

లండన్: క్వీన్ ఎలిజబెత్ శవపేటిక లండన్‌లోని వెస్ట్‌మిన్‌స్టర్ హాల్‌కు చేరుకున్న సమయంలో అది చూసిన బ్రిటిష్ రాజకుటుంబ సభ్యులు ఇద్దరు స్పృహ తప్పి పడిపోయాడు. వారిలో ఒకరు లేడీ గాబ్రియెల్లా విండ్సర్ కాగా, మరొకరు ప్రిన్స్ మైఖేల్ ఆఫ్ కెంట్ (క్వీన్స్ కజిన్) అని మెట్రోలో ఒక నివేదిక తెలిపింది. రాణి మృతదేహాన్ని లోపలికి తీసుకురావడంతో ఇతర రాజ కుటుంబ సభ్యులతో పాటు వారిద్దరు వరుసలో వేచి ఉండటం కనిపించింది. కొద్దిసేపటి తర్వాత ఆమె కజిన్ మూర్ఛపోయినట్లు కనిపించింది. ఈ పరిణామం కలవరాన్ని కలిగించిందని అవుట్‌లెట్ తెలిపింది. హలో మ్యాగజైన్ ప్రకారం ఊరేగింపును చూసేందుకు క్వీన్ కుటుంబానికి చెందిన కొందరు సమావేశమయ్యారు. శ్రీమతి విన్స్‌డోర్ తల్లి కెంట్ యువరాణి మైఖేల్ బాధతో చూస్తున్నట్లు కనిపించారు. శ్రీమతి విన్స్‌డోర్ ఊరేగింపులో కుప్పకూలినప్పుడు ఆమె వేడుక అంతటా మళ్లీ ఎక్కడా కనిపించలేదని హలో మ్యాగజైన్ తెలిపింది. శ్రీమతి విన్స్ డోర్ స్పృహ తప్పినప్పటికీ రాణి వెస్ట్‌మిన్‌స్టర్ హాల్‌లో విశ్రాంతి తీసుకోవడం ప్రారంభించడంతో కార్యక్రమం ప్రణాళిక ప్రకారం జరిగింది. కుటుంబ సభ్యులు నివాళులర్పించేందుకు వచ్చారని అవుట్‌లెట్ తెలిపింది. సెప్టెంబర్ 19న జరిగే ఆమె అంత్యక్రియలు జరిగే వరకు క్వీన్స్ శవపేటిక లండన్ పార్లమెంటు ఆవరణలోని వెస్ట్‌మినిస్టర్ హాల్‌లో ఉంటుంది.

## ఉక్రెయిన్‌లో యుద్ధ నేరాలపై పుతిన్

- ప్రపంచ క్రిమినల్ కోర్టును ఎదుర్కోవాలి
- యూరోపియన్ యూనియన్ చీఫ్



బెర్లిన్: ఉక్రెయిన్‌లో యుద్ధనేరాలపై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టును రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఎదుర్కోవాల్సి ఉంటుందని యూరోపియన్ యూనియన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ గురువారం ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

"పుతిన్ ఈ యుద్ధంలో ఓడిపోవాలి, అతను తదుపరి చర్యలను ఎదుర్కోవాలి, అది నాకు ముఖ్యం" అని ఆమె పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో యుద్ధ నేరాలు జరిగాయనడంలో ఎటువంటి సందేహం లేదని కైవ్‌ను గురువారం సందర్శించిన వాన్ డెర్ లేయన్ అన్నారు. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో సాధ్యమయ్యే విచారణలను దృష్టిలో ఉంచుకుని "అందుకే మేము సాక్ష్యాల సేకరణకు మద్దతు ఇస్తున్నాము" అని ఆమె చెప్పారు. "అదే మా అంతర్జాతీయ న్యాయ వ్యవస్థ చట్టాల ప్రకారం ఈ నేరానికి శిక్ష ఉంటుంది, అంతిమంగా పుతిన్ బాధ్యత వహించాలి," ఆమె పేర్కొన్నారు. పుతిన్‌ను ఏదో ఒకరోజు కోర్టు ముందు ప్రవేశపెడతారా అని అడిగిన ప్రశ్నకు ఆమె ఇలా బదులిచ్చారు: "ఇది సాధ్యమేనని నేను నమ్ముతున్నాను." అని అన్నారు. యురోపియన్ యూనియన్‌తో సన్నిహిత అనుసంధానంపై చర్చల కోసం ఆమె ఉక్రెయిన్ పర్యటన సందర్భంగా, వాన్ డెర్ లేయెన్ యుద్ధంలో దెబ్బతిన్న దేశానికి ఐరోపా మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు.

## వాసిరెడ్డి పద్మ ఫిర్యాదుపై

# విచారణ చేసే దమ్ము డీజీపీకి ఉందా?

- పార్టీ వారి కొమ్ముకాయడం మహిళా కమిషన్‌కు మంచిదికాదు
- మద్యం స్కామ్‌లో ఇరుక్కున్న సీఎం భార్యను రక్షిస్తారా?
- మహిళలను హత్యలు చేస్తే ఎందుకు స్పందించలేదు
- తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత



అమరావతి: మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేసే దమ్ము ఉందా? అని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత డీజీపీని ప్రశ్నించారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆమె మాటలు యథాతథంగా... ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతిరెడ్డిని సోషల్ మీడియాలో ఎవరో ఏదో అన్నారని వాళ్ల మీద చర్యలు తీసుకోమని డీజీపీకి ఫిర్యాదు ఇవ్వడం పద్మ తన స్థాయిని తగ్గించుకోవడమే. ఏపీ మహిళా కమిషన్‌కు సర్వాధికారాలు ఉన్నా మోకరిల్లడమేంటి? ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ డీజీపీని కలుస్తున్నారని తెలిసి మహిళల సమస్యలు వివరిస్తారని అందరూ ఆశించారు. ఆ ఆశ నిరాశే అయింది.

### బాలికపై వైసీపీ కార్యకర్త అఘాయిత్యం

వైసీపీకి చెందిన ఓ కార్యకర్త 6 సంవత్సరాల బాలికపై రెండవ సారి అఘాయిత్యానికి పాల్పడిన సంఘటనపై గానీ, జాతీయ నేరనివేదిక ప్రకారం రాష్ట్రంలో ఒక్క ఏడాదిలో మహిళలపై 17 వేలకుపైగా జరిగిన అఘాయిత్యాలు, మానభంగాలపై చర్చించడానికి గానీ డీజీపీని కలుస్తున్నారేమో అనుకుని మహిళలు మోస పోయారు. ఇదంతా అపోహని తరువాత తెలిసింది.

వైసీపీ శాశ్వత అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సతీమణి వైఎస్.భారతిరెడ్డిని సోషల్ మీడియాలో ఎవరోఏదో అన్నారని వాళ్ల మీద చర్యలు తీసుకోమని ఫిర్యాదు ఇవ్వడానికి డీజీపీ కార్యాలయానికి వెళ్లారని తెలిసింది. మహిళా కమిషన్ రాజకీయాలతో సంబంధంలేని మహిళల రక్షణ కోసం పని చేసే ఒక అటానమస్ బాడీ. దాని చైర్‌పర్సన్ సీఎం సతీమణి రక్షణ కోసం డీజీపీని కలవడం ఆశ్చర్యం కలిగించింది. వైసీపీ అధినేత భార్య ఒక్కరేనా ఆడవారు? ప్రతిపక్ష నేత భార్య భువనేశ్వరి ఆడవారు కాదా? టీడీపీ నాయకురాలు పంచుమర్తి అనురాధ, గౌతు శిరీషలపై సోషల్ మీడియాలో పెట్టిన అసభ్యకర పోస్టులు వాసి రెడ్డి పద్మకు కనిపించలేదా? ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని పై పెట్టిన అసభ్యకర పోస్టులపై దిశ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే నేటికి దిక్కులేదు. ఒక పార్టీకి కొమ్ము కాస్తున్నారు. నోటికొచ్చినట్లు ఊరకుక్కలు మాట్లాడితే ఊరుకునేదిలేదు. భువనేశ్వరి, ఇతర టీడీపీ నాయకు రాళ్లను మాజీ మంత్రులు, వైసీపీ నేతలు అసభ్యకరం గా మాట్లాడితే వారిపై ఎందుకు ఫిర్యాదు చేయలేదు.

### మహిళలను హత్య చేస్తుంటే మహిళా కమిషన్ ఏ మూల కూర్చుంది

రమ్యను పొడిచి చంపారు, అనూషని తొక్కి చంపారు, తేజస్విని గొంతు కోసి చంపారు, స్నేహలతని నడిరోడ్డుపై కాల్చి చంపారు. చిన్న పిల్లలపై అనేక అఘాయిత్యాలు జరిగాయి. అప్పుడు మహిళా కమిషన్ ఏ మూలన కూర్చుంది? ఇన్ని దారుణాలు జరుగుతుంటే డీజీపీ ఆఫీసు గుమ్మం ఎందుకు తొక్కలేదు. విజయవాడలో మూడు రోజులు అత్యాచారానికి గురైన వికలాంగురాలుని పరామర్శించడానికి వెళ్లిన చంద్రబాబుకు నోటీసులు పంపించడానికి వాసిరెడ్డి పద్మకు సర్వాధికారాలు ఉన్నాయి. కాని అఘాయిత్యాలకు పాల్పడుతున్న ఏ ఒక్కరికి నోటీసు పంపించే పరిస్థితి లేదు. ఇదేనా సమన్యాయం? మహిళలకు ఢిల్లీలో రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ ఇస్తారు, డీజీపీ అపాయింట్‌మెంట్ ఇవ్వరు.

### కొడాలి నానిపై ఒక్క ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు

కొడాలి నాని నీచంగా మాట్లాడితే రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఫిర్యాదు చేస్తే ఇప్పటి వరకు ఒక్క ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదు. మద్యం స్కామ్‌లో ఇరుకున్న భారతిని రక్షించడానికి రాష్ట్ర యంత్రాంగం తాపత్రయపడుతోంది.

మహిళలను కించపరచి మాట్లాడేవారు పశువుల కన్నా హీనులు. ఒకటిన్నర సంవత్సరాలు ఆగితే ఎవరి వెంట్రుకలు ఎవరు పీకుతారో జనాలే చెబుతారు. సీఎం, వైసీపీ నాయకులు రోడ్ల మీదకు వస్తే తంతారని దాక్కుని, పరదాలు కట్టుకుని ఇరవై అడుగులకు ఇద్దరు పోలీసుల పహారా పెట్టి బయటికి వస్తున్నారు. గ్రామాల్లో రాబోయే కాలంలో వైసీపీ వాలంటీర్లు రోడ్ల పైకి రాలేరు. మహిళలే రోడ్ల పైకి రానీయకుండా చేసే కాలం దగ్గర్లోనే ఉంది. దమ్మున్నోళ్లు వస్తే డీజీపీ ఆఫీసుకు వెళ్లి అక్కడ చర్చ పెడదాం అని వంగలపూడి అనిత సవాల్ విసిరారు.

# చింతకాయల విజయ్‌పై సిఐడి తప్పుడు కేసుపై హైకోర్టు స్టే



అమరావతి: ఎంపీ గోరంట్ల మాధవ్ ఫిర్యాదుపై సీఐడీ దాఖలు చేసిన కేసుపై హైకోర్టు స్టే విధించింది. న్యూడ్ వీడియోపై దర్యాప్తు జరపాలని గోరంట్ల ఫిర్యాదుతో సీఐడీ కేసు నమోదుచేసిన విషయం విదితమే. కేసును కొట్టి వేయాలని హైకోర్టులో చింతకాయల విజయ్ స్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. చింతకాయల విజయ్ తరపున లాయర్ సతీష్ వాదనలు విన్పించారు. గోరంట్ల మాధవ్ జుగుప్సాకరంగా చేసిన పనిని జగన్‌రెడ్డి స్పందించకపోగా సమర్థించి. సస్పెండ్ చేయకుండా ప్రతిపక్షంపై ఎదురుదాడి చేశారు. ఎస్పీ చేత తప్పుడు స్టేట్మెంట్ ఇప్పించారు. ఆ నీచపు వీడియోని చూసిన రాష్ట్రప్రజలంతా అసహ్యించుకున్నా, మహిళా సంఘాలు ఆందోళనలు చేపట్టినా జగన్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం మాధవ్ నే వెనకేసుకొచ్చింది. తప్పుడుపని చేసిన మాధవ్ పై చర్య తీసుకోకపోగా, ఎంపిని సమర్థించి సిఐడి చేత ప్రతిపక్షంపై ఎదురు కేసులు పెట్టించారు. ఎంక్వైరీ పేరుతో హింసించి, వేధింపులకు గురిచేయాలనే ఉద్దేశతో తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదుచేశారు. ఉన్నత న్యాయస్థానం సిఐడి నమోదు చేసిన ఎఫ్ఐఆర్ పై తదనంతర చర్యలపై స్టే విధిస్తూ తీర్పు ఇచ్చింది.

# అమరావతిని చిదిమేసిన జగన్‌రెడ్డి

- మూడున్నరేళ్లు రాజధాని లేకుండా చేశాడు
- మాట తప్పి, మడమ తిప్పి మరోసారి మోసం
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

అమరావతి: రాజధాని అమరావతిని జగన్‌రెడ్డి చిదిమేశాడని టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండిపడ్డారు. ఉండవల్లిలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా.... వైసీపీ నాయకులు నేడు పరిపాలన వికేంద్రీకరణ పేరుతో ఒక కొత్త నాటకానికి తెరలేపారు. అమరావతి రాజధాని సరిగా నిర్మించలేదు. మేము అధికారంలోకి వచ్చాక బ్రహ్మాండంగా కడతామని ఎన్నికలకు ముందు జగన్ రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చిన జగన్, ఎమ్మెల్యేలు మాట తప్పి, మడమ తిప్పారు.మరోసారి మోసం చేయాలని చూస్తున్నారు. జగన్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడినవన్నీ అసత్యాలే. మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. ఒక చోట ఉండాల్సిన పరిపాలనని మూడుముక్కలు చేస్తామంటున్నారు. అధికారాలను మూడు చోట్లకు విసిరేసీ ఇదే వికేంద్రీకరణ అంటున్నారు.



## పరిపాలన వికేంద్రీకరణ అంటే అధికారాలు పంచాయతీలకు బదలాయింపు

పరిపాలనా వికేంద్రీకరణ అంటే గ్రామ పంచాయతీలకు అధికారాల బదలాయింపు జరిగి, పరిపాలనా ప్రక్రియ సులభతరమవ్వాలి. ప్రభుత్వ సేవలు ప్రజల దగ్గరకు రావాలి. నేడు పంచాయతీ నిధులను కూడా వారికి ఇవ్వడంలేదు.అధికారాలను తమ చెప్పుచేతుల్లో పెట్టుకున్నారు. పన్నులు ఎంత వేయాల్సింది వాళ్లే నిర్ణయిస్తున్నారు.లోకల్‌బాడీ అధికారాలన్నీ వీరి చెప్పుచేతుల్లో పెట్టుకున్నారు. తెలుగుజాతి క్షమించని నేరం ఇది.

జగన్మోహన్‌రెడ్డి అనేక తప్పులు చేస్తున్నారు. ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి విడదీస్తున్నారు. ఇంతకాలం కుట్రలు కుతంత్రాలతో పరిపాలన కొనసాగించారు. భవిష్యత్తులో కూడా ఇదే ప్రణాళికతో ముందుకెళ్లాలని భావిస్తున్నారు. అమరావతికి భూములు ఇచ్చిన రైతులు వారి హక్కుల కోసం అమరావతి నుండి అరసవెల్లికి పాదయాత్ర చేస్తుంటే ఉత్తరాంధ్ర ప్రాంతప్రజల్ని రెచ్చగొడుతున్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి చేసిన ప్రసంగం దారుణం. రైతుల యాత్రను అడ్డుకోవాలని చూస్తున్నారు. 13 జిల్లాల వాసులు ఏకగ్రీవంగా అనుమతించిన అమరావతి రాజధానిని చిదిమివేయాలని చూస్తున్నారు. హైకోర్టు మొట్టికాయలు వేసినా ఉపయోగంలేదు. సుప్రీంకోర్టు చివాట్లు పెట్టింది.ఒకసారి అసెంబ్లీలో అన్ని పార్టీలు అమరావతే రాజధాని అని తీర్మానించాయి. రాజధాని ఏర్పాటు చేసుకోవడానికి అసెంబ్లీకి అధికారాలు ఇవ్వమని విజయసాయిరెడ్డి పార్లమెంటులో ప్రైవేటు బిల్లు పెట్టారు.

## రాజకీయంగా పబ్బం గడుపుకోవాలన్నదే జగన్ తపన

రాజకీయంగా పబ్బం గడుపుకోవాలన్న తపన జగన్ రెడ్డిది. ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వ అసమర్థ విధానాలతో ప్రజలు విసిగి వేశారారు. ఉత్తరాంధ్ర పైన అభిమానం ఉంటే విశాఖను ఈ మూడున్నర సంవత్సరాల్లో ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారు? టీడీపీ హయాంలో విశాఖకు వచ్చిన పరిశ్రమలను ఎందుకు వెళ్ళగొట్టారు. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టుగా అమరావతి అభివృద్ధికి చంద్రబాబు ప్రణాళిక రూపొందించారు. భవిష్యత్తులో భావితరాలు గర్వపడేవిధంగా రాజధాని రూపకల్పన జరిగింది. గత ప్రభుత్వం నిర్మించిన భవనాల్లోనే ప్రస్తుత పరిపాలన సాగిస్తున్నారన్న విషయాన్ని గుర్తుచేస్తున్నాం. దేశంలో ప్రసిద్ధి చెందిన విద్యా సంస్థలు అమరావతికి వచ్చాయి. అమరావతి అభివృద్ధి కళ్ల ముందు కనిపిస్తున్నా వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు దుష్ప్రచారం చేస్తున్నారు.రూ.మూడు వేల కోట్లు అప్పు తెచ్చుకోవడానికి అమరావతి భూముల్ని ఎకరం రూ.17కోట్లకు తనఖా పెట్టిన మాట వాస్తవం కాదా? నిజాలు భయటపెట్టండి. తనఖా రిజిస్ట్రేషన్లను ఎందుకు భయటపెట్టడం లేదు.ఇప్పటికైనా విషపూరిత మనస్తత్వం వదిలిపెట్టి మంచి దృక్పథంతో అమరావతి పై ముందుకెళ్లాలి. గతంలో బల్లులు కూడా గుడ్లు పెట్టని ప్రాంతంలో హైటెక్ సిటీ నిర్మిస్తే ఆ ప్రాంతంలో ప్రస్తుతం ఎకరా రూ.75 కోట్లకు అమ్ముడుపోతుంది.

## 25 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించిన టీడీపీ

గ్రామాల్లో 25వేల కిలోమీటర్లు సీసీ రోడ్లు నిర్మించిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కుతుంది. దేవుళ్లను సైతం రాజకీయానికి సీఎం వాడుకోవడం దుర్మార్గం. కనకదుర్గ వంతెనను ఎన్నో సమస్యను ఎదుర్కొని టీడీపీ ప్రభుత్వం పూర్తిచేస్తే.. మీరు వచ్చి ప్రారంభించి మేమే నిర్మించామని చెప్పడం మీ అజ్ఞానానికి నిదర్శనం. 75శాతం పోలవరం ప్రాజెక్టు పనులను టీడీపీ ప్రభుత్వం పూర్తిచేస్తే.. మీ చేతగానితనంతో పోలవరం భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారు.పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో కూడా వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలే చెప్పలేని పరిస్థితి. అనాలోచిత నిర్ణయాలు, స్వార్థం, సంకుచిత భావాలతో పరిపాలన సాగిస్తే జరిగే విధ్వంసం పోలవరం విషయంలో ప్రజలకు అర్థమైందని ఏలూరి సాంబశివరావు వివరించారు.

# వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలి

- జగన్‌రెడ్డి సేవలో తరిస్తున్న మేరుగ నాగార్జున
- సొంత సామాజికవర్గ ఎమ్మెల్యేని గౌరవించలేని మంత్రి
- టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎస్.రాజు

అమరావతి: వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎస్. రాజు హెచ్చరించారు. మంత్రి మేరుగ నాగార్జున జగన్‌రెడ్డి సేవలో తరిస్తున్నాడని గురువారం ఆయన ఒకప్రకటనలో మండిపడ్డారు. సొంత సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేని గౌరవించలేనిస్థితిలో మంత్రి మేరుగ ఉన్నారన్నారు. శాసనసభలో సభ్యులు అడిగే ప్రశ్నలకు బాధ్యతాయుతంగా సమాధానం చెప్పాల్సిన సాంఘిక సంక్షేమ శాఖామంత్రి విచక్షణ కోల్పోయి మాట్లాడటం సిగ్గుచేటని పేర్కొన్నారు. మంత్రి మేరుగ నాగార్జున ఏపీ స్టడీ సర్కిళ్లపై సమాధానం చెప్పలేక సొంత సామాజిక వర్గానికి చెందిన కొండేపి శాసన సభ్యుడు బాలవీరాంజనేయస్వామిపై వ్యక్తిత్వ హననానికి పాల్పడటం క్షమించరాని నేరమన్నారు. అధికార



మదంతో కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. సీఎంను మెప్పించడానికి సాటి దళిత నాయకుడిని పట్టుకుని దళితుడికే పుట్టావా అని అనడం దళిత తల్లులను అవమానించడమేనన్నారు. వైసీపీ నాయకులు, మంత్రులు విచక్షణ కోల్పోయి తల్లులను, స్త్రీలను అవమానించడం అలవాటైపోయిందని ధ్వజమెత్తారు. గతంలో రాజశేఖర్‌రెడ్డి కూడా తమ అధినేత చంద్రబాబునాయుడి మాతృమూర్తిపై అనుచితవ్యాఖ్యలు చేసి, తర్వాత క్షమాపణ చెప్పినట్లు తెలిపారు. ఇదే వారసత్వం వైసీపీ మంత్రులు అందిపుచ్చుకున్నారన్నారు. కొడాలి నాని మొదలుకుని.. వల్లభనేని వంశీ, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, గోరంట్ల మాధవ్, దువ్వాడ శ్రీనివాస్ లాంటి అనేక మంది వైసీపీ నేతలు తల్లులను, మహిళలను అవమానించేలా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి వాళ్లకు సీఎం జగన్ రెడ్డి పూర్తి మద్దతుపలకడం ఆయన విచక్షణకే వదిలేస్తున్నామన్నారు. నిండుసభలో సాటి దళిత ఎమ్మెల్యే తల్లిని అవమానించేలా మాట్లాడిన మంత్రి మేరుగ నాగార్జునను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్‌చేశారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దళిత జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. మహిళలను కించపరిచేలా ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.చిత్తశుద్ధి ఉంటే సాంఘిక సంక్షేమశాఖా మంత్రిగా ఏపీ స్టడీ సర్కిళ్లపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఎంఎస్ రాజు డిమాండ్ చేశారు.

# అసత్యాలు చెబుతూ బొక్కా బోర్లా పడింది!

- అమరావతి రైతులను కించపరుస్తున్నారు
- అసెంబ్లీ మీడియా పాయింట్‌లో పయ్యావుల
- అధినేత నివాసంలో సుదీర్ఘంగా టిడిఎల్‌పి భేటీ



అమరావతి: ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా అసత్యాలు చెబుతూ ప్రభుత్వం బొక్కబోర్లా పడిందని టిడిపి సీనియర్ శాసనసభ్యుడు, బిఎసి చైర్మన్ పయ్యావుల కేశవ్ ఎద్దేవా చేశారు. గురువారం అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెన్షన్ కు గురయ్యాక మీడియా పాయింట్‌లో కేశవ్ విలేకరులతో మాట్లాడుతూ... ఇన్ సైడర్ ట్రేడింగ్ అంటూ హైకోర్టుకు వెళ్తే చెంప చెళ్లుమన్పించింది, బుగ్గనకు ఎలా అసత్యాలు చెప్పాలన్పిస్తోందని ప్రశ్నించారు. అమరావతి రైతులను మంత్రులు కించపర్చుతున్నారు. రైతులు రోలెక్స్ వాచ్ లు పెట్టొద్దా.. కార్లలో తిరగొద్దా?అని అన్నారు. జగన్ వల్ల రాష్ట్రానికి లాభమా.. నష్టమా స్పష్టంగా అర్ధమవుతోంది... విశాఖ భూములపై విచారణ జరిపిస్తారా అని సవాల్ విసిరారు.

## అధినేత నివాసంలో టిడిపి సభ్యుల భేటీ

టీడీపీ అధినేత చంద్రబాబు నివాసంలో శాసన సభాపక్ష సమావేశం గురువారం సాయంత్రం నిర్వహించారు. రాజధాని అంశంపై చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీలో సుదీర్ఘ చర్చ సాగింది. ఖర్చు లేకుండా అమరావతిని సంపద సృష్టి కేంద్రంగా తీర్చిదిద్దు తామని అన్నారు. తెలుగుదేశం ఇదే అంశానికి ఇప్పటికీ కట్టుబడి ఉంది. అమరావతిపై సీఎం మాట తప్పారని అన్నారు. టికెట్లు రావని కొంతమంది వైసీపీ ఎమ్మెల్యేలు భయపడుతున్నారు. టికెట్లు ఇచ్చినా గెలవమని మరికొంతమంది భయపడుతున్నారని తెలిపారు. ఖర్చు లేకుండానే 33వేల ఎకరాల భూసమీకరణ చేశాం... స్వయం ఆర్థికాభివృద్ధి ప్రాజెక్టుగా అమరావతికి ప్రణాళికలు రూపొందించామని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యేల పోరాట పటిమను చంద్రబాబు ప్రశంసించారు. మళ్లీ అందరికీ టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత నాదే... టీడీపీ ఎమ్మెల్యేల ప్రజా పోరాటమే తిరిగి మళ్లీ టీడీపీని గెలిపిస్తుందని అన్నారు. జగన్?తో రేపో మాపో జరిగే సమావేశానికి వెళ్లేందుకు వైసీపీ ఎమ్మెల్యేలు భయపడుతున్నారని అన్నారు.

# టీడీపీ లీగల్ సెల్ కమిటీల నియామకం

అమరావతి: తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ కమిటీలను గురువారం నియమించారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు శాసనసభ నియోజకవర్గాల వారీగా ఈ నియామకాలు చేశారు. లీగల్ సెల్ రేపల్లె శాసనసభ నియోజకవర్గ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మేకా పూర్ణచంద్ర రావు, కడప ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గద్ద గురప్ప, చంద్రగిరి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎం.చంద్రశేఖర్, నరసరావుపేట ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పంగులూరి ఆంజనేయులు చౌదరి, పెదకూరపాడు ఆర్గనైజింగ్ కార్యదర్శిగా అనమల బ్రహ్మేశ్వరరావులను నియమించారు.

టీడీపీ లీగల్ సెల్ అనపర్తి నియోజకవర్గ కార్యదర్శిగా నెలపాల త్రిమూర్తులు, పెనుకొండ కార్యదర్శిగా ఎల్.విశ్వనాథ్, ధర్మవరం కార్యదర్శిగా మంగరాజుపట్నం సుబ్బారావు, పుట్టపర్తి కార్యదర్శిగా కేవిఎల్వీ ప్రసాద్, ఒంగోలు కార్యదర్శిగా మొల్లకలపల్లి అజయ్ బాబు, కొండపి కార్యదర్శిగా కంటు వెంకట లక్ష్మీ నారాయణ, మార్కాపురం కార్యదర్శిగా మహబూబ్ బాషా, తిరువూరు కార్యదర్శిగా కొత్తపల్లి ఆనంద స్వరూప్, గంగాధర నెల్లూరు కార్యదర్శిగా వి.మోహన కుమారి, కమలాపురం కార్యదర్శిగా డి.రెడ్డయ్య, బాపట్ల కార్యదర్శిగా బీమా లీలా కృష్ణ, బొబ్బిలి కార్యదర్శిగా గంటి గోపాలకృష్ణ శర్మ, కదిరి కార్యదర్శిగా గంగిరెడ్డి, పులివెందుల కార్యదర్శిగా మరుజోళ్ల గజేంద్రనాథ్ రెడ్డి, గురజాల కార్యదర్శిగా కందిమళ్ల సూర్యరాజు, ముమ్మిడివరం కార్యదర్శిగా కుంచర్లపాటి తాతమరాజు, సత్యవీడు కార్యదర్శిగా మాచర్ల రోశయ్య, గుంటూరు పశ్చిమ కార్యదర్శిగా జి.రామకోటిరెడ్డి, ఆమదాలవలస కార్యదర్శిగా తమ్మినేని విద్యాసాగర్, కాకినాడ రూరల్ కార్యదర్శిగా చిక్కాల వీరవెంకట సత్యనారాయణ(అబ్బు), గుంతకల్లు కార్యదర్శిగా టీఎస్ కృష్ణారెడ్డి, చీరాల నియోజకవర్గ కార్యదర్శిగా వంకాయలపాటి హరికృష్ణలను నియమించారు.

టీడీపీ లీగల్ సెల్ గురజాల నియోజకవర్గ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ముప్పాళ్ల బాలకృష్ణ, వినుకొండ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నల్లబోతు రామకోటేశ్వరరావు, దర్శి ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వీరపనేని రంగారావు, తిరువూరు ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా సంకురాత్రి జనార్దనరావు, గుంటూరు తూర్పు ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మహ్మద్ సలీమ్ పాషా, నరసరావుపేట ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మామిళ్లపల్లి ఆదిబాబు, ఎర్రగొండపాలెం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వల్లభనేని కాశయ్య, నగరి ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా రావూరి పురుషోత్తం, కోవూరు ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ముత్యాల శ్యామ్ సుందర్, మైదుకూరు ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా పట్టాభిరాముడు తిప్పన, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా సబ్బినేని నవకిషోర్‌లను నియమించారు.

### మంత్రి నాగార్జునపై

# చర్యలు తీసుకోండి

## స్పీకర్‌కు ఎమ్మెల్యే స్వామి లేఖ



అమరావతి: శాసనసభలో మంత్రి మేరుగ నాగార్జున నన్ను వ్యక్తిగతంగా దూషించడంపై చర్యలు తీసుకోవాలని కొండపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంను కోరారు. శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంకి కొండెపి ఎమ్మెల్యే, టీడీపీ శాసనసభ పక్ష విప్, డాక్టర్ డోల బాల వీరంజనేయస్వామి ఈ మేరకు ఒక లేఖ రాశారు. లేఖ సారాంశం ఇలా ఉంది. నేడు శాసనసభలో యువత గురించి మేము సభలో మీ దృష్టికి తీసుకువస్తున్న సమయంలో ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ నన్ను గురించి వ్యక్తిగతంగా "నువ్వు దళితుడివి అయితే, దళితులకు పుడితే, చంద్రబాబు బంధనాల నుండి బయటకు రా" అంటూ నన్ను దూషించడం నివ్వెరపరిచినది, నా హృదయం గాయపడింది. శాసనసభ్యుడిగా, మంత్రిగా ప్రమాణం చేసే సమయంలో కులాతీత, మతాతీత భారత లౌకిక రాజ్యాంగం పై ప్రమాణం చేసిన మంత్రి ఈ విధంగా జుగుప్సకరంగా ప్రవర్తించడం అత్యంత హేయం. తెలుగుదేశం పార్టీ భారత లోక్ సభ స్పీకర్ జి.యమ్.సి.బాలయోగిని, శాసనసభ స్పీకర్ గా ప్రతిభా భారతిని నియమించి దళితులను గౌరవించింది. మంత్రి మేరుగ నాగార్జున నర్సీపట్నంలో డా.సుధాకర్ని మాస్క్ అడిగినందుకు సస్పెండ్ చేసి రోడ్డు మీద చేతులు వెనక్కి విరిచి కట్టి అతని చనిపోయిన సమయంలోగాని, తూర్పుగోదావరి జిల్లాలో వరప్రసాద్ అనే దళితుడికి శిరోముండనం కేసులోగాని, చిత్తూరు జిల్లాలో డా.వనితారాణి దళితురాలుని గాని ఒంగోలులో మాస్క్ పెట్టుకోలేదని ఒక దళిత యువకుడిని పోలీసులు చంపిన సమయంలోకాని స్పందించకుండా తన శాసనసభ్యత్వానికి రాజీనామా చేయకుండా మంత్రిపదవిని పట్టుకుని వేలాడటం, దళిత వ్యతిరేకి జగన్ మోహన్రెడ్డిని సమర్థించడం అత్యంత జుగుప్సాకరం. ఇలాంటి భాషను ఉపయోగించే వ్యక్తి మంత్రిగానే కాదు, శాసనసభ సభ్యుడిగా కూడా అనర్హుడు. సభలో నాకు మాట్లాడే అవకాశం ఇచ్చి మంత్రి నాగార్జునను మంత్రివర్గం నుండి తప్పించవలసిందిగా డోలా బాలవీరాంజనేస్వామి స్పీకర్ కు విజ్ఞప్తిచేశారు.

# అసెంబ్లీ ముట్టడి-తీవ్ర ఉద్రిక్తత

● జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని తెలుగుయువత డిమాండ్



**అమరావతి:** నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తున్న యువత విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయటంతో పాటు గొంతు నులుముతు వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డ గుంటూరు స్పెషల్ బ్రాంచ్ సి ఐ ఎమ్ .శ్రీనివాస్‌ను అలాగే మీడియా ప్రతినిధులపైన దాష్టికాన్ని చేసి మేడికొండూరు సి ఐ అల్తాఫ్ హుస్సేన్ల పైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ డిమాండ్ చేస్తూ ఖండించారు. జాబు క్యాలెండరు కోసం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చెయ్యాలని కోరుతూ తెలుగుయువత ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబుతో పాటు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న యువత విద్యార్థి నాయకులను అడ్డుకొని అరెస్ట్ చేసే క్రమంలో ఉద్రికత్తకు దారితీసింది. గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేసి దాష్టికానికి పాల్పడటం దారుణం. చొక్కాలు గొంతుకు మెలేసి ఈడ్చుకెళ్లటమే కాక వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డ ఎస్బి సి ఐ ఎమ్ .శ్రీనివాస్ అరాచకాన్ని ఖండించిన రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు వెంటనే పోలీసు శాఖ స్పందించి సంబంధిత అధికారుల పైన చర్యలు తీసుకొని మరల ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

## జగన్‌రెడ్డి పాలనలో సామాన్య ప్రజలు బ్రతికే పరిస్థితి లేదు

● తెనాలి శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



**తాడికొండ:** రాష్ట్రంలో పెరిగిన ధరల వల్ల సామాన్య ప్రజలు బ్రతికే పరిస్థితి లేదని గతంలో ఎప్పుడూ కూడా ఈ స్థాయిలో ధరలు చూడలేదని తాడికొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ తెనాలి శ్రావణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెరిగిన నిత్యావసర ధరలు, విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలను మరియు పెట్రోలు, డీజల్ ధరలను నిరసిస్తూ గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. మూడేళ్ళ వైసీపీ పాలనలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలపై ప్రభుత్వం మోపుతున్న అధిక ధరల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఫిరంగిపురం మండలం రేపూడి గ్రామంలో బాదుడే – బాదుడు కార్యక్రమంలో పాల్గొన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, పెంచిన కరెంట్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లమిల్లి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వైసీపీ నేతలు



**తూర్పుగోదావరిజిల్లా:** జగన్‌రెడ్డి పాలనపై ప్రజల్లో నమ్మకం పోయిందని, కాబట్టే అనేక మంది నేడు టీడీపీలో చేరుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. బిక్కవోలు మండలం కాపవరంకు చెందిన వైసీపీ నేతలు పార్టీలో చేరారు. వారికి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పార్టీ జెండాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా అధికార ప్రతినిధి వెంకటరామరెడ్డి, రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి ఆదినారయణరెడ్డి, తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి సుబ్బారెడ్డి, తూర్పుగోదావరి జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు శ్రీధర్, మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# మీరు రక్తపాతం చేసిన మేము అన్నదానమే చేస్తాం

● మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్



**తిరుపతి:** రాష్ట్రంలో అన్న క్యాంటీన్‌లపై జరుగుతున్న దాడికి నిరసనగా గురువారం తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మేరకు పేదలకు సుగుణమ్మ అన్నదానం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో పేదలు కడుపు నిండా తిండి కూడా తినలేని పరిస్థితిల్లో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నాడు



**సత్యవేడు:** జగన్ అసమర్ధత వైఫల్యాలు అరాచక అక్రమాల పాలనపై ప్రజా వ్యతిరేకతను కప్పి పుచ్చుకోవడానికి ఓటమి భయంతో అన్నా క్యాంటీన్లపై దాడులే నిదర్శనమని టీడీపీ సత్యవేడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జేడీ రాజశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలన చేతగాక అప్పుల పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి తన అసమర్ధత వైఫల్యాలను అవినీతిని అరాచక అక్రమాలను ప్రజల్లో ఏర్పడిన ఆగ్రహం వ్యతిరేకతను కప్పి పుచ్చుకోవడానికి ఓటమి భయంతో టీడీపీ అన్నా క్యాంటీన్లను అడ్డుకుంటూ దాడులు చేస్తున్నారని రాజశేఖర్ ధ్వజమెత్తారు. కేవీబీపురం మండలం సాయిబాబా గుడి దగ్గర నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ జేడి రాజశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం అన్నా క్యాంటీన్ ద్వారా పేదలకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అడహాక్ కమిటీ సభ్యులు రామానుజుల నాయుడు, తిరుపతి పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి గోపీనాథ్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉషా, నియోజకవర్గ యువత అధ్యక్షులు లక్ష్మీపతిరాజు, సురేష్ రెడ్డి, రమేష్, రాములు, బాలకృష్ణ, సుదర్శనం నాయుడు, మల్లిఖార్జున్‌రెడ్డి, నంది కేశవులు నాయుడు, ముఖేష్ సుధా, సురేష్ చంద్రారెడ్డి, జంగారెడ్డి కంద స్వామి, పరంధామ, రెడ్డి సుబ్రహ్మణ్యం, సర్పంచ్ బాలాజీ వెంకటేష్, దశయ్యనాయుడు సీనయ్య చంద్రారెడ్డి, చంద్ర నాయుడు వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్ సురేష్ రెడ్డి, సాసయ్య రవి వెంకటేష్, శ్రీనివాస్ వాసు దొరస్వామి, చంద్రారెడ్డి ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.

## దుర్మార్గపు ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజు దగ్గరలోనే ఉంది



**జమ్మలమడుగు:** దుర్మార్గపు ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సమయం అసన్నమైందని టీడీపీ ఇన్‌ఛార్జ్ దేవగుడి భూపేష్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జమ్మలమడుగు నియోజకవర్గంలోని ముచ్చుమర్రి గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం ధరలు పెంచి, ప్రజలను చేస్తున్న నిలువు దోపిడిని వివరించారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు తాము పోరాటం చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, జమ్మలమడుగు బీసీ సెల్ అధ్యక్షుడు విష్ణు ప్రసాద్, మండల ఐటిడిపి కోఆర్డినేటర్ గోవర్ధన్ రెడ్డి, రామకృష్ణ, పొట్టిపాడు రామచంద్రా రెడ్డి, సర్పంచ్ చామల పద్మజ, కర్నాటి వెంకటక్రిష్ణారెడ్డి, బొడెల లవ కుమార్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, శివారెడ్డి, రామనాథ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సురేష్‌రెడ్డి, వీరశేఖర్ రెడ్డి, నారాయణ, అజయ్, అభిలాష్, సురేష్, బ్రహ్మయ్యా, సుధాకర్‌రెడ్డి, నరేంద్ర, బాలాజి, రమణా రెడ్డి, నాగిరెడ్డి, బాబు, ఓబులేసు,నాగేంద్ర రెడ్డి, రంగా రెడ్డి, శ్రీనాథ్, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదల కడుపు కొడుతున్న జగన్‌రెడ్డి

● ఏలూరులో గన్ని వీరాంజనేయులు ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్



ఏలూరు: రాష్ట్రంలోని అన్నా క్యాంటీన్లు ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ ఏలూరు జిల్లా భీమడోలు మండలం, గుండుగొలనులో పెరిచేర్ల కేసేవరాజు సహకారంతో టీడీపీ శ్రేణులు అన్నా క్యాంటీన్‌ను ఏర్పాటు చేశారు. ఈ క్యాంటీన్‌ను ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ప్రారంభించి పేదలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు శిరిబత్తిన వీర వెంకట సత్యనారాయణ, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ బి.సి సెల్ కార్యదర్శి కరణం పెద్దిరాజు, ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి దూసనపుడి పుల్లయ్య నాయుడు, గణపవరం మండలం తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఇందుకూరి రామకృష్ణంరాజు, ఏలూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రెడ్డి సూర్య చంద్రరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు అద్దేపల్లి శ్రీనివాస సత్యన్నారాయణ రాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు కడియాల రవిశంకర్, ఇమ్మణీ గంగాధర్, నియోజకవర్గ ఎస్.సి సెల్ అధ్యక్షులు పైడిమాల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి : బీ.వీ జయనాగేశ్వరరెడ్డి



ఎమ్మిగనూరు: రాబోయే రోజుల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో చర్చ జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బీ.వీ జయనాగేశ్వరరెడ్డి వ్యాఖ్యానించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిశీలకులు రామాంజినమ్మతో కలిసి స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ణి కళ్యాణ మండపంలో నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లు ముఖ్య నాయకులతో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై అనుసరించాల్సిన వ్యూహాలపై, అధికార వైసిపి పార్టీ నాయకులు పాలన మరచి అధికార మధంతో కొనసాగిస్తున్న అవినీతి అరాచక పాలన గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్లు కూల్చివేయడం దారుణం: వనమాడి కొండబాబు



కాకినాడ: పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలనే లక్ష్యంతో టీడీపీ పనిచేస్తుంటే జగన్‌రెడ్డి మాత్రం పేదల కడుపు కొడుతూ దోచుకుంటున్నారని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు అన్నం పెడుతుంటే జగన్‌కు నచ్చడం లేదు కాబట్టే అన్నా క్యాంటీన్లపై దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నా క్యాంటీన్లపై దాడిని నిరసిస్తూ కాకినాడలో టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో గురువారం అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసి పేదలకు స్వయంగా భోజనం వడ్డించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని కొండబాబు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు : ఎన్.ఏ బేగ్

● చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు



గూడూరు: అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి ఎన్.ఏ బేగ్ స్పష్టం చేశారు. చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్ళనీయకుండా తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఏ బేగ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మునగాల భాస్కర్, గోపిశెట్టి శ్రీనివాస్, అంబటి అయ్యప్ప, గంజల కృష్ణ మోహన్, వినయ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తెలుగుయువత సభ్యుల అరెస్టును మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పోతనస్వామి ఖండించారు. అక్రమ అరెస్టుల ద్వారా ఉద్యమాన్ని ఆపలేరన్నారు. 2లక్షల 35 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తానని చెప్పి ప్రతి సంవత్సరం జనవరి మాసంలో జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తానని చెప్పిన ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జాబ్‌లెస్ క్యాలెండర్‌ని రిలీజ్ చేసి యువతిని మోసం చేశారన్నారని అన్నారు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మునగాల భాస్కర్ మాట్లాడుతూ ఎస్ఐ కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేయకుండా మటన్ షాపులు, ఫిష్ మార్కెట్లు ఏర్పాటు చేసి భారీ ఉద్యోగాలు సృష్టించామని చెప్పుకోవడం దుర్మార్గమన్నారు. ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న జగన్‌రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

## అరెస్టులు, నోటీసులతో ఉద్యమాలను ఆపలేరు

● ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి బి.కుమార్



రాజంపేట: అరెస్టులు, నోటీసులతో ఉద్యమాలను ఆపలేరని రాజంపేట పార్లమెంట్ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి బి.కుమార్ వ్యాఖ్యానించారు. గురువారం తెలుగుయువత ఆధ్వర్యంలో చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని స్థానిక పోలీసులు అడ్డుకున్నారు. ఎక్కడికక్కడ తెలుగుయువత నాయకుల్ని అరెస్టు చేసి నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా రాబోయే 2024 ఎన్నికల్లో ప్రజలు జగన్‌రెడ్డికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. యువత అనుకొంటే రాజ్యాలు కూలిపోవడం ఖాయమని, 2024లో జగన్‌రెడ్డి పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ కేసులకు నిరసనగా పోలీస్‌స్టేషన్ వద్ద బైఠాయింపు



పుంగనూరు: తెలుగుదేశం పార్టీ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడం దారుణమని పుంగనూరు టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కేసులకు నిరసనగా స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి పాలనలో ప్రశ్నించే గొంతును తొక్కివేయడమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. నమోదు చేసిన అక్రమ కేసులు వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేయడమే లక్ష్యంగా కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడ్కో లబ్ధిదారులకు న్యాయం చేయకపోతే జీవీఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం



అనకాపల్లి: టిడ్కో గృహాల లబ్ధిదారులకు అన్యాయం జరిగినా తాము చూస్తూ ఊరుకునేది లేదని టీడీపీ రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు జోగినాయుడు, అర్బన్ జిల్లా కార్యదర్శి పొలారపు త్రినాధ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనకాపల్లి పట్టణంలో టిడ్కో గృహాల లబ్ధిదారులతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక జీవీఎంసీ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. జీవీఎంసీ అధికారులు లబ్ధిదారులను సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్లను తీసుకోవాలని బయపెడుతున్నారని, అనకాపల్లి పట్టణంలో పేద ప్రజలు మంత్రి గుడివాడ అమర్నాధ్‌కు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పట్టణంలో పేదల కోసం 2520 టిడ్కో గృహాలను నిర్మించి అర్హులైన పేదలందరికి కేటాయించారని, కానీ ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం పేదలకు టిడ్కో గృహాలు ఇవ్వకుండా వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. వెంటనే టిడ్కో గృహాలను అర్హులైన లబ్ధిదారులందరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్, పార్టీ నాయకులు ఆకుల నానాజీ, కాంద్రేగుల రాజు, వేగి కృష్ణా, బుద్ద భువనేశ్వరరావు, బొడ్డేడ శ్రీనివాసరావు, సందిన చినబాబు, కొణతాల శ్రీనివాసరావు, కొణతాల నూకి నాయుడు, దూలం ప్రసాద్, రాజమండ్రి నారాయణరావు, పేకెటి రమేష్, టీఎన్ఎస్ఎఫ్ పిట్ల హరీష్, భాను చంద్ర అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## దోచుకోవడమే లక్ష్యంగా జగన్‌రెడ్డి పాలన

● జీ.వీ ఆంజనేయులు మండిపాటు



వినుకొండ: దోచుకోవడమే లక్ష్యంగా జగన్‌రెడ్డి పాలన సాగుతుందని, నిత్యం ప్రజలపై ధరలు భారం వేస్తూ ప్రజల్ని పీక్కుతింటున్నారని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీ.వీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలం, రెడ్డిపాలెంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలతో పాటు పెరిగిన నిత్యావసరాల ధరలు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ వ్యతిరేక పాలనపై ప్రజల్లో చర్చ జరిగేలా చూడాలని, జగన్‌రెడ్డి పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. నాటి టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, నేటి జగన్‌రెడ్డి అరాచక పాలనకు మధ్య వ్యత్యాసాన్ని తెలియజేస్తూ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్



పామర్రు: వైసీపీ మూకలు రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల అన్నా క్యాంటీన్లు ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో మొవ్వ మండలం మొవ్వ గ్రామంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పేదలకు వర్ల కుమర్‌రాజా భోజనం వడ్డించారు. పేదల కడుపు నింపడే టీడీపీ లక్ష్యమైతే... పేదల కడుపు కొట్టడం జగన్‌రెడ్డి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండవ శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి

● శ్రేణులకు ఎంపీ కేశినేని సూచన



విజయవాడ: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుండి రాష్ట్ర టీడీపి బి సి సెల్ అధికార ప్రతినిధిగా నియమితులైన గూడెల శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన బూర కనకరావు, కార్యదర్శిగా నియమితులైన నవిరి మహేష్, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధికార ప్రతినిధిగా నియమితులైన బెవర సాయి సుధాకర్, కార్యదర్శిగా నియమితులైన అలుగండ్ల సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం ఎన్టీఆర్ జిల్లా అంగన్వాడీ అధ్యక్షురాలుగా నియమితులైన పైడిమాల సుభాషిణిలను కేశినేని నాని అభినందించారు. గురువారం కేశినేనిభవన్‌లో జరిగిన సమావేశంలో నాని పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, ప్రజా సమస్యలపై ప్రజల్లో చైతన్యం కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు అన్నం పెట్టడం చేతగాని దద్దమ్మ జగన్

● పులివర్తి నాని ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు



చంద్రగిరి: పేదవాడికి పట్టెడన్నం పెట్టడం చేతగాని దద్దమ్మ సీఎం జగన్మోహనరెడ్డి అన్నా క్యాంటిన్‌ను ధ్వంసం చేయించడం దుర్మార్గమని పులివర్తి నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నా క్యాంటీన్‌లపై వైసీపీ గుండాల దాడిని ఖండిస్తూ చంద్రగిరి నియోజకవర్గంలోని చిన్నగొట్టిగల్లు మండలం బాకారపేట టీడీపీ శ్రేణులు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పులివర్తి నాని పేదలకు భోజనం వడ్డించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్‌లు తిరిగి ప్రారంభిస్తామని, వైసీపీ వారు రక్తపాతం చేసినా మేం మాత్రం పేదల కడుపు నింపుతామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్లు జోలికొస్తే ప్రజలు తిరగబటం ఖాయం

● బి.కె పార్థసారిధి హెచ్చరిక



పెనుకొండ: భవిష్యత్‌లో అన్నా క్యాంటీన్లు జోలికొస్తే ప్రభుత్వంపై ప్రజలు తిరగబడటం ఖాయమని బి.కె పార్థసారిధి హెచ్చరించారు. పెనుకొండ నియోజకవర్గంలోని సోమందేపల్లిలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ వద్ద పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ... అమాయక ప్రజలపై దౌర్జన్యాలు, దాడులు చేస్తే టీడీపీ చూస్తూ ఊరుకోదని, ప్రజల తరపున అండగా నిలబడుతుందని పేర్కొన్నారు. ఖబర్దార్ జగన్ రెడ్డి! మీ రాక్షస పాలన ఇకపై సాగవని ప్రజలు బాగా గమనిస్తున్నారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, రాక్షస పాలనకు ప్రజలు చమర గీతం పాడి మళ్ళీ చంద్రన్న ముఖ్యమంత్రిగా అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకొంటున్నారని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పాలన సాగిస్తే మంచిదని జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్వినర్ సిద్దలింగప్ప భానుకీర్తి, నీరుగంటి చంద్ర, సంజీవరెడ్డి సుధాకర్ రెడ్డి, సర్పంచ్ నరసింహమూర్తి, సూరి, కురుబ కృష్ణమూర్తి, అశ్వత్తా కిష్టప్ప, అనసూయమ్మ, హరికృష్ణ, కోతుల ప్రసాద్, నాగమణి సువర్ణమ్మ, ఆనంద్, నాగప్ప, గోపాలయాదవ్, మైలార్ యాదవ్, శ్రీనివాసులు, సూర్యనారాయణ, ప్రకాష్, ధన, వడ్డీ శివప్ప, మారుతి గోపాల్, అమరప్ప, అనిల్, వెంకటేష్, మద్దిలేటి, నాగరాజు యాదవ్, మండ్లీ అంజి, నరేష్, శ్రీరాములు, జనార్ధన్ బాబు, లక్ష్మయ్య, అంజి, కదిరిప్ప, సూరి తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు కొట్టి ఏం సాధిస్తావు జగన్‌రెడ్డి!

● బండారు సత్యానందరావు మండిపాటు



కొత్తపేట: అన్నపూర్ణగా పేరు గడించిన ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ పేదలకు పట్టెడన్నం పెడుతుంటే అధికార పార్టీ నేతలు చూసి ఓర్వలేకపోతున్నారని, అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లను రద్దు చేసి నిరుపేదల కడుపు కొట్టిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏం సాధించారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు నిలదీశారు. కుప్పం తదితర ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్లపై జరిగిన దాడికి నిరసనగా డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గంలోని, ఆత్రేయపురం గ్రామంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకట్రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నా క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం పేదలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ... ఒక్క ఛాన్స్ పేరుతో జనాల్ని మభ్యపెట్టి జగన్ రాష్ట్రాన్ని ముంచేశాడని బండారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పచ్చగా ఉన్న రాష్ట్రంలో కుల, మత, ప్రాంతీయ చిచ్చులు రగిలించి జగన్ తన రాజకీయ వేడి కాచుకుంటున్నాడని, ప్రతిపక్షాలను వేధించడం, మంత్రులతో బూతులు తిట్టించడం తప్ప జగన్ గత మూడేళ్ళ పాలనలో రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. జగన్ పాలనలో నిరుద్యోగం, పేదరికం, నిత్యావసర ధరలు పెరిగిపోయాయని ఈ సందర్భంలో అన్నా క్యాంటీన్లు ఉండి ఉంటే కనీసం పేదవాడికి పట్టెడన్నం అన్నా దొరికేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, షేక్ మీరా సాహెబ్, షేక్ బాబ్జి, ముళ్ళపూడి భాస్కరరావు, గుత్తుల పట్టభి, కంఠంశెట్టి శ్రీనివాస్, మెర్ల గోపాలం, ధరణాల రామకృష్ణ, ముత్యాల బాబ్జి, యల్లమిల్లి జగన్మోహన్, తోటకూర సుబ్బరాజు, కరుటూరి నరసింహారావు, కాసా సాగర్, గంట సుబ్బారావు, గెద్దం సుధ, యర్రంశెట్టి బుజ్జి, మెర్ల రాము, ఎంపిటిసి బుజ్జి, రామాజుల శేషగిరిరావు, బండారు సూరిబాబు, కముజు శ్రీను, దాట్ల రాకేష్ వర్మ, కొప్పిశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అన్నం పెడుతుంటే జగన్‌కు ఎందుకు అంత కడుపు మంట?

● ఎస్.వి. వర్మ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్

పేదలకు అన్నం పెడుతుంటే జగన్‌కు ఎందుకు అంత కడుపు మంటగా ఉందని పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో వర్మాస్ కావ్య ఫౌండేషన్ సహకారంతో పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు మాట్లాడుతూ అన్నా క్యాంటిన్‌లు ద్వారా తెలుగుదేశం పార్టీ పేదలకు కడుపునిండా అన్నం పెడతుంటే ఓర్చుకోలేని జగన్ రెడ్డికి కడుపు మండుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అన్నా క్యాంటిన్ ద్వారా నిరుపేదలకు కడుపునింపే కార్యక్రమ చేపడితే జగన్ జీర్ణించుకోలేక వాటిని ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. పేదవాడికి పెట్టడు అన్నం పెట్టాలనే ఆలోచనతో తెలుగుదేశం ప్రభుత్వం అన్న క్యాంటీను ఏర్పాటు చేసి పేదలకు భోజనం అందిస్తే వైసీపీ ప్రభుత్వం



వాటిని తొలగించడమే కాకుండా తెలుగుదేశం నాయకులు ఏర్పాటు చేస్తున్న అన్న క్యాంటీన్ పట్ల వైసీపీ ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాని ప్రజలందరూ వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పెడుతుంటే జగన్ సహించలేకపోతున్నాడు

● తునిలో అన్నా క్యాంటీన్ వద్ద పేదలకు భోజనం వడ్డించిన యనమల కృష్ణుడు



తుని: రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి గత కొన్ని నెలలుగా పేద ప్రజలకు ఉచితంగా భోజనం అందించడం జరుగుతుందని, ఇది సహించలేని వైసిపి ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు ధ్వంసం చేయడం దారుణమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ యనమల కృష్ణుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నా క్యాంటీన్లు ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ కోటనందూరు మండల ప్రెసిడెంట్ గాడి రాజుబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ వద్ద యనమల కృష్ణుడు పేదలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ సెక్రెటరీ పెంటకోట భాస్కర్ సత్యనారాయణ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి అంకం రెడ్డి రమేష్, చిరంజీవి రాజు, కాకినాడ జిల్లా రైతు కమిటీ ఉపాధ్యక్షులు పోతల సూరిబాబు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి లెక్కల భాస్కర్, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బోడపాటి సత్యనారాయణ, చింతకాయల రవి, లగుడు సత్యనారాయణ, అంకంరెడ్డి బుల్లిబాబు మాజీ ఎంపీటీసీ రుత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రైతుల మహాపాదయాత్రకు పార్టీలకతీతంగా సంఘీభావం తెలపాలి

● మచిలీపట్నం పార్లమెంట్ ఉపాధ్యక్షులు మండలి వెంకట్ రామ్‌రాజా పిలుపు



అవనిగడ్డ: అమరావతి రైతుల మహాపాదయాత్ర ఈనెల 20వ తేదిన అవనిగడ్డ నియోజకవర్గం పులిగడ్డ గ్రామానికి చేరుతుందని, పార్టీలకతీతంగా రైతులు, రైతు కూలీలు, కార్మికులు పాదయాత్రకు సంఘీభావం తెలియజేయాలని మచిలీపట్నం పార్లమెంట్ ఉపాధ్యక్షులు మండలి వెంకట్ రామ్‌రాజా పిలుపునిచ్చారు. ఈరోజు అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో శ్రీయసం చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకట్ రామ్ రాజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కర్ర సుధాకర్, మాజీ ఎంపీపీ బండే నాగ వెంకట కనకదుర్గ, విశ్వనాధుని మురళి, మండలి రామ్మోహన్రావు, కనగాల సత్యం బాబు, గాజులు మురళీకృష్ణ, గుంటూరు వినయ్, మెగావత్ గోపి, బచ్చు రఘునాథ్ ప్రసాద్, విశ్వనాధపల్లి పాప, లుక్క శ్రీను, బండి రాఘవ, ఘంటసాల కన్నయ్య, మెరుగు సోమిరెడ్డి, సాయి, గ్రామ పార్టీ అధ్యక్షులు అన్నపురెడ్డి లక్ష్మణ, ఎండ్రపాటి సురేష్, దాసినేని శ్రీనివాసరావు, రేపల్లె అంకినీడు ప్రసాద్, బుజ్జి బాబు, గాలం శ్రీను, చిన్ను బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి : కందుల నారాయణరెడ్డి



మార్కాపురం: రైతుల అనుమతి లేకుండా రైతులకు చెందిన పొలాల్లో భూ కబ్జాదారులు రోడ్డు వేయడాన్ని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కందుల నారాయణరెడ్డి ఖండించారు. బుడ్డ పల్లి గ్రామస్థులతో కలిసి మార్కాపురం - పొదిలి జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కబ్జాదారులు బుడ్డపల్లి గ్రామానికి చెందిన రైతుల పొలాల్లో రోడ్డు వేశారని, తక్షణమే అధికారులు స్పందించి విచారణ చేపట్టాలన్నారు. కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, రాష్ట్ర కార్యదర్శి దూదేకుల మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## మీరు పొట్ట కొడితే... మేము కడుపు నింపుతాం

● గిద్దలూరులో అన్నా క్యాంటీన్ ప్రారంభించిన ముత్తుముల



గిద్దలూరు: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పేదలకు ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో ప్రారంభించిన అన్న క్యాంటీన్ పై దౌర్జన్యంగా వైకాపా నేతలు దాడులు చేయటాన్ని నిరసిస్తూ ప్రకాశం జిల్లా గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు కంభం పట్టణంలోని కందులాపురం సెంటర్‌లో మండల టీడీపీ నాయకులు అన్నా క్యాంటిన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పేదలకు భోజనం వడ్డించారు. అనంతరం ముత్తముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో పలు నియోజకవర్గాల్లో అన్నా క్యాంటీన్‌లు ఏర్పాటు చేస్తే వాటిపై వైసీపీ రౌడీ మూకలు దాడులు చేయటం వారి దుర్మార్గ పాలనకు నిదర్శనమన్నారు. అన్నా క్యాంటీన్‌లపై దాడులు చేయటమంటే పేదల పొట్ట కొట్టటమేనని, ఎన్ని దాడులు చేసిన తెలుగుదేశం పార్టీ పేదలకు అన్నదానం చేసి తీరుతుందని, గిద్దలూరు నియోజకవర్గంలోని అన్నీ మండల కేంద్రాల్లో కూడా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కంభం మండల అధ్యక్షులు తోట శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి ఆరెపల్లె మల్లికార్జున, పట్టణ అధ్యక్షులు ఓబులరెడ్డి మాధవ, పార్లమెంట్ నాయకులు కేతం శ్రీను, రాష్ట్ర ఎస్సి సెల్ నాయకులు గోనా చెన్నకేశవులు, పార్లమెంట్ రైతు నాయకులు రామకృష్ణ యాదవ్, మండల రైతు సంఘం అధ్యక్షులు తోట శ్రీను, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు సిరివెళ్ల రవికుమార్, గిద్దలూరు నియోజకవర్గ బీసి సెల్ అధ్యక్షులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి ప్రభుత్వ దోపిడీ పాలనకు చరమగీతం పాడాలి

● బోడెప్రసాద్ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



పెనమలూరు: జగన్‌రెడ్డి ప్రభుత్వ దోపిడీ పాలనకు చరమగీతం పాడాలని టీడీపీ మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డి బాదుడుపై తాడిగడప మున్సిపాలిటీ, 2వ వార్డు పరిధిలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్ రెడ్డి ప్రభుత్వ దోపిడీ పాలనపై సామాన్య ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్యం తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఇంటింటికి తిరిగి పన్నుల వాతలు, ధరల మోతలు, చార్జీలు/పన్నుల షాకులపై వివరంగా ముద్రించిన కరపత్రాలు పంచిపెడుతూ సామాన్య ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాడిగడప మున్సిపల్ ప్రధాన కార్యదర్శి అంగిరేకుల మురళి, రాష్ట్ర తెలుగురైతు సంఘం ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర, పోరంకి గ్రామ మాజీ సర్పంచ్ గట్టు వాణి, స్థానిక పార్టీ నేతలు గట్టు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదల నడ్డి విరిచేలా జగన్ ప్రభుత్వం: రావి వెంకటేశ్వరరావు



గుడివాడ: పేద ప్రజల నడ్డి విరిచేలా జగన్ ప్రభుత్వం అన్ని విధాలుగా ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రావి వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ విధానాలను వ్యతికిస్తూ రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు ప్రక్రియలో వాలంటీర్ల ప్రమేయం లేకుండా చూడాలి : వంతల రాజేశ్వరి

● జిల్లా సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



రంపచోడవరం: ఓటర్ వెరిఫికేషన్, ఓటర్ నమోదుకు ఆధార్ లింక్ చేసే విషయంలో వాలంటీర్స్ ప్రమేయం లేకుండా పారదర్శకంగా చేపట్టాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వంతల రాజేశ్వరి డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరితో పాటు మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు, గంగవరం మండలం అధ్యక్షులు పాము అర్జున్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు నగేష్, ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంతమోహన్, గంగవరం మండల ప్రధాన కార్యదర్శి దుమ్ముల భాను ప్రకాష్, అరకు పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి పెనుమాకల రత్నం, దేవిపట్నం తెలుగు యువత అధ్యక్షులు లంక హరిబాబు, రాంబాబు, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ కుంజం బాపన్న దొర, భద్రం, కర్రీ రాజీవ్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసిల ద్రోహి జగన్‌రెడ్డి : గద్దె రామ్మోహన్‌రావు



విజయవాడ: 2019 ఎన్నికల ప్రచారంలో జగన్ బి.సిలకు అమలు కాని అనేక హామీలను ఇచ్చి, అధికారంలోకి వచ్చాక వారి సంక్షేమాన్ని మరిచి బి.సి ద్రోహిగా జగన్ రెడ్డి నిలిచిపోయారని శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు విమర్శించారు. గురువారం ఉదయం అశోక్‌నగర్‌లోని తెదేపా కార్యాలయంలో రజక సోదరులకు స్వయం ఉపాధి చేసుకునే నిమిత్తం రూ.37,500 విలువ చేసే 5 ఇస్త్రీ పెట్టెలను శాసనసభ్యులు గద్దెరామ్మోహన్‌రావు తన సొంత నిధులతో అందజేశారు. ఈ ఇస్త్రీ పెట్టెలను 4వ డివిజన్‌కు చెందిన జి.పైడి రాజు, 8వ డివిజన్‌కు చెందిన కృష్ణకు, 13వ డివిజన్‌కు చెందిన ఆర్.లక్ష్మీకి, 15వ డివిజన్‌కు చెందిన పి.రవికి,19వ డివిజన్‌కు చెందిన డి.నాగేశ్వరరావులకు అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రులుగా అనేక మంది పనిచేశారని వారంతా బి.సిలకు అనేక రకాలుగా పథకాలు అమలు చేసి వారి అభివృద్ధికి కృషిచేశారని, బి.సిలకు జగన్ చేసినంత మోసం ఏ ముఖ్యమంత్రి చేయలేదన్నారు. గోరంత ఇచ్చి కొండంత ప్రచారం చేసుకుంటున్నారని, రాష్ట్రం మొత్తం మీద 12 లక్షల రజకులు ఉంటే కేవలం 80 వేల మందికి మాత్రమే చేదోడు పథకం క్రింద డబ్బులు ఇచ్చి రజకులందరికీ ఇచ్చినట్లు పేపర్ ప్రకటనలు ద్వారా ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పొట్లూరి సాయిబాబు, రజక సంఘం నాయకులు వల్లూరు మధుసూధనరావు, శాయన సత్యనారాయణ, పఠాన్ హయాత్ ఖాన్, పేరేపి ఈశ్వర్, చలసాని రమణ, పెరవలి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఎక్కడ జగన్‌రెడ్డి?

● జాబ్ క్యాలెండర్ జాబ్‌లెస్ క్యాలెండర్‌గా మారిపోయింది: గాలి భానుప్రకాష్



నగరి: అధికారంలోకి వచ్చిన వెంటనే 2 లక్షల 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి నేడు ఉద్యోగాలు అడిగితే నిరుద్యోగుల్ని అరెస్టు చేయడం దుర్మార్గమని నగరి నియోజవకర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాష్ వ్యాఖ్యానించారు. ప్రతి ఏడాది జనవరిలో జాబ్ క్యాలెండర్ అని చెప్పి జాబ్ లెస్ క్యాలెండర్‌గా మార్చేశారని, ప్రత్యేక హోదా తెచ్చేస్తా లక్షల ఉద్యోగాలు ఇచ్చేస్తా అని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చావు..ప్రత్యేక హోదా ఊసే ఎందుకు ఎత్తడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేవు, పరిశ్రమలు రావు, సబ్సిడీ ఉపాధి యూనిట్లు మంజూరు కావు.. ఇదీ వైసీపీ పాలనలో నిరుద్యోగ యువత పడుతున్న కష్టాలు కాదా? అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో యువత భవిష్యత్తు నిర్వీర్యం అయిపోయిందన్నారు.

## జగన్ లాలూచీ వల్లే ఏపీ అభివృద్ధి ఆగింది

● పేదల సంక్షేమమే టీడీపీ ధ్యేయం : పల్లే రఘునాథ్‌రెడ్డి



సత్యసాయి జిల్లా: కేంద్రం మెడలు మంచుతానని ప్రగల్భాలాలు పలికిన జగన్‌రెడ్డి తన కేసుల భయంతో ప్రధాని మోదీతో లాలూచీ పడ్డారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మోడీతో జగన్ లాలూచీ పడడం వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వైసీపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఎన్నికల ముందు వైసీపీకి అత్యధిక ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రం మెడలు వంచుతానని జగన్ ప్రగల్భాలాలు పలికారు. ఈ పెద్దమనిషి జగన్ అధికారంలోకి రాగానే ఢీల్లీలో మోడీ మొహం చూడకనే భయంతో ఏపీఅభివృద్ధికి ఏమి నిధులు అడగకుండా వెనక్కి వచ్చేస్తున్నాడు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు జీవనాడైనా పోలవరం ప్రాజెక్టును, విశాఖ ఉక్కు, రైల్వే ప్రాజెక్టు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు, రాష్ట్ర విభజన అంశాలు గాలికి వదిలివేశారు. ఇవేవీ వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయకుండా ఏపీని అన్ని రంగాల్లో జగన్ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని మాజీ మంత్రి రఘునాథ్ రెడ్డి మండిపడ్డారు. పుట్టపర్తినియోజకవర్గంలోని కొత్తచెరువు మండల కేంద్రంలో గురువారం అన్నాక్యాంటీన్ ద్వారా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఏపిలో టీడీపీ అధికారంలోకి వస్తేనే పేదల సంక్షేమం కొనసాగుతుందని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం పని చేయాలని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ప్రభుత్వానికి మాజీ మంత్రి హితవు పలికారు. మాజీమంత్రితో పాటు పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ నాయకులు కొత్తచెరువు మండల టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డికి తెలిసింది పేదల పొట్టగొట్టడమే : కోరాడ రాజబాబు

● పేదలకు అన్నదానం చేసిన శ్రీభరత్



భీమిలి: పేదలకు అన్నం పెట్టడమే టీడీపీ లక్ష్యమని, కానీ వైసీపీ ప్రభుత్వం పేదల కడుపు కొట్టడమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తోందని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కోరాడ రాజబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. భీమిలి నియోజకవర్గం తగరపువలసలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను విశాఖ పార్లమెంట్ అభ్యర్థి మతకుమిల్లి శ్రీ భరత్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం పేదలకు భోజనం వడ్డించారు. పేదలకు అన్నం పెడుతుంటే జగన్‌రెడ్డి ఓర్చుకోలేక అన్నా క్యాంటీన్లను కూల్చివేయిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అరాచక పాలనపై ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని, ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మూడో డివిజన్ అధ్యక్షులు గంట నూకరాజు, విశాఖ పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి భీమిలి రూరల్ మండలం అధ్యక్షులు డి ఏ ఎన్ రాజు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి, గోడి అరుణ, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కసిరెడ్డి దామోదర్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు, రాష్ట్ర చేనేత విభాగ కార్యదర్శి వానపల్లి సత్య, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పిట్ట సురేష్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పతివాడ రాంబాబు, పద్నాభ మండల పార్టీ ప్రెసిడెంట్ కోరాడ రమణ, 1,2,,4,8 వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, బడిగంట నీలకంఠం,పాని నర్సింగ్‌రావు, శెట్టిపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

## మీ ఆశయాలకు అణుగుణంగా పనిచేస్తా

● మాదినేని ఉమామహేశ్వరనాయుడు



కళ్యాణదుర్గం: తనకు ఎవరు ఎన్ని విధాలా ఇబ్బందులు సృష్టించినా నియోజకవర్గంలోని కార్యకర్తల ఆశయాలకు అణుగుణంగా పనిచేస్తానని, అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు స్పష్టం చేశారు. కుప్పం సంఘటనకు నిరసనగా మండల కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్న ఒక్కరోజు అన్న క్యాంటీన్ నిర్వహణలో భాగంగా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ భవన్ వద్ద ఉన్న ఆంధ్రుల ఆరాధ్య దైవం నందమూరి తారక రాముడి విగ్రహానికి పూజలు చేసి టీ కూడలి సమీపంలో ఉన్న పాత మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పలువురు ప్రసంగించిన అనంతరం ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ పాలనా వైఫల్యాలను ఎండగడుతూ తాను పార్టీ అధినాయకత్వం సూచనతో నియోజకవర్గంలోని కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. మంత్రి ఉషశ్రీ చరణ్ పై విరుచుకుపడుతూనే తెలుగుదేశం పార్టీ కార్యకర్తల చెమటతో ఎదిగిన వారు ప్రస్తుతం తెదేపా కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తూ పార్టీకి నష్టం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేరుగ నాగార్జున దళితుడికే పుట్టాడా?

● పుచ్చా విజయ్‌కుమార్ మండిపాటు



అమరావతి: అసెంబ్లీలో మంత్రి మేరుగ నాగార్జున తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుడు డోలా బాలవీరాంజనేయ స్వామిపై చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయ్ కుమార్ తప్పుబట్టారు. నువ్వు దళితుడికే పుట్టావా అంటూ నిండు శాసన సభలో వ్యాఖ్యానించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దళితుడిగా పుట్టిన మేరుగ నాగార్జున దళితులను ఏం ఉద్ధరించారు. ఒక దళితుడ్ని ఇంత నీచంగా వ్యాఖ్యానించిన మేరుగ నాగార్జున అసలు దళితుడికే పుట్టాడా, కల్తీ జాతికి పుట్టాడా అని ప్రశ్నించారు. మేరుగ నాగార్జున ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. నాగార్జున లాంటి పనికి మాలిన వాళ్లు దళితులంటూ చెప్పుకుని తిరుగుతూ, జగన్ రెడ్డి దళితుల పట్ల ఏ విధంగా ప్రవర్తిస్తున్నాడో తెలుసుకోకపోవడం వారి అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. నాగార్జునకి మంత్రి పదవి కట్టబెట్టారని ఇష్టానుసారంగా మాట్లాడటం సమంజసం కాదు. దళితుల సమస్యల గురించి మాట్లాడలేని మీ కంటే పనికిమాలిన వెధవలు ఇంకెవరైనా ఉంటారా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి బూటు కాలు నాకడం తప్ప వైసీపీలో ఉన్న దళిత ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు దళితుల కోసం ఏం చేశారని ప్రశ్నించారు. దళితులకు జరుగుతున్న అన్యాయాల గురించి ప్రశ్నించలేని దుస్థితిలో ఉన్న నాగార్జున వేరొకరిని వేలెత్తి చూపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

## రాష్ట్రాన్ని రావణ కాష్టంలా మార్చేశారు

● బడేటి చంటి మండిపాటు



ఏలూరు: ప్రశాంతంగా ఉండే రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం రావణ కాష్టంలా మార్చేవేసిందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బడేటి చంటి మండిపడ్డారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలను చైతన్యపరిచేందుకు ఆయన ప్రజా చైతన్యం పేరుతో చేపట్టిన పాదయాత్ర గురువారం స్థానిక 49వ డివిజన్ లోని మాజీ డిప్యూటీ మేయర్ నెర్సు గంగరాజు ఇంటి వద్ద నుంచి ప్రారంభమైంది. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించటంతో పాటు ప్రభుత్వ తీరును ఎండగడుతూ ముద్రించిన కరపత్రాలను బడేటి చంటి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశమంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రజలకు నరకం చూపిస్తున్నారని ధ్వజమెత్తారు. సమస్యల పరిష్కారానికి అన్ని వర్గాలు రోడ్డెక్కి ఆందోళనలు చేయాల్సిన పరిస్థితులు తీసుకువచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

## ధూళిపాళ్ల నరేంద్ర ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



పొన్నూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై బాదుడే బాదుడు.. దంచుడే దంచుడు అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో భారీగా పెరిగిన ఆర్టీసీ, విద్యుత్ చార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు, చెత్త, ఇంటి పన్ను ఇలా ప్రతి కుటుంబం నుంచి ప్రభుత్వం రూ.లక్షల్లో దోచుకుంటుందన్నారు. గురువారం నియోజకవర్గంలోని మన్నవ గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పాల్గొన్నారు. పెరిగిన విద్యుత్‌ఛార్జీలతో పాటు విద్యుత్ కోతలకు రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అన్ని రంగాలను నాశనం చేశారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు అన్నం పెట్టిన పార్టీ టీడీపీ : పాశిం సునీల్



గూడూరు: పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లు ధ్వంసం చేయడం దారుణమని, పేదల కడుపు కొట్టే లక్ష్యంతోనే జగన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని గూడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పాశిం సునీల్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాంటీన్ల కూల్చివేడాన్ని నిరసిస్తూ గూడూరు రూరల్ మండలం, గాంధీ నగర్ సెంటర్ నందు మండల నాయకుల సహకారంతో, మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు ఏర్పాటు చేసిన అన్నా క్యాంటిన్ వద్ద పేదలకు అన్నదానం చేశారు. అనంతరం సునీల్‌కుమార్ మాట్లాడుతూ... తాము పార్టీలు చూసుకుని అన్నదానం చేయడం లేదు పేదవాని కడుపు నింపుదామని చేస్తుంటే అది కూడా ఓర్వలేకే ఈ ప్రభుత్వం ఇలా చేస్తుంది. ఈ దివిపాలెంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే మా నాయకుని పరిపాలనలో తప్ప ఈ ప్రభుత్వ హయాంలో ఒక్క అభివృద్ధి జరగలేదు. రేపు అధికారంలోకి రాగానే గూడూరు 1వ, 2వ పట్టణాలలో అన్నా క్యాంటీన్ లను ఏర్పాటు చేస్తాం అన్నారు. మీరు ఎన్ని విధాలుగా చేసిన మేము ఈ క్యాంటిన్ ద్వారా పేదలకు అన్నధానం చేస్తూనే ఉంటామని సునీల్ కుమార్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



NTR TRUST
WE WORK THE TALK!

Nutriful

# న్యూట్రిఫుల్

ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సమతుల్య ఆహారం,
వ్యాయామంతో పాటు, ఆరోగ్యకరమైన జీవన విధానాలపై
సూచనలను అందిస్తుంది "న్యూట్రిఫుల్"

న్యూట్రిఫుల్ యాప్‌ని
డౌన్‌లోడ్ చేసుకోవడానికి
స్కాన్ చేయండి

## న్యూట్రిఫుల్ ప్రయాణాన్ని ప్రారంభించండి

డైట్ ప్లాన్

ఫిట్‌నెస్ ప్లాన్

న్యూట్రాస్యూటికల్స్ సలహాలు

జీవనశైలి మార్పులు

న్యూట్రిఫుల్ గురించి మరింత సమాచారం కొరకు
+91 888 111 0468
కి వాట్సాప్ చేయండి